నేటి దినపత్రిక
# సూర్య
## కర్నూలు | నంద్యాల
శుక్రవారం 01 | డిశంబర్ 2023 పేజీలు 8

శ్రీ భక్త కనకదాసు కీర్తనలు ప్రపంచానికి

# ఆదర్శంగా నిలిచాయి

◆ కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్



శ్రీ భక్తకనకదాసు విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** శ్రీ భక్త కనకదాసు కీర్తనలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవకుమార్ అన్నారు. శ్రీభక్త కనకదాసు జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నగరంలోని బీసీ సంక్షేమ భవన్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీ ముఖ్యఅతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీభక్త కనకదాసు విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలేశారు. కర్నూలు ఎంపీ సంజీవకుమార్, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్,

మిగతా 2లో

## అవుకు రెండవ సొరంగ మార్గం

# ప్రారంభం

- సొరంగ మార్గాన్ని జాతికి అంకితం చేసిన సి.ఎం జగన్
- 15 సంవత్సరాల తరువాత నెరవేరిన కల
- ఉమ్మడి కర్నూలు,కడప,చిత్తూరు జిల్లాలకు సాగు,తాగునీరు



బోర్డు పై ఉన్న చిత్రాలను పరిశీలిస్తున్న సిఎం



సిఎం జగన్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం



అవుకు రెండవ సొరంగ మార్గాన్ని పరిశీలిస్తున్న సిఎం జగన్

**అవుకుమేజర్,న్యూస్:** అత్యంత ఆధునిక పరిజ్ఞానంతో అవుకు మండలం మెట్టుపల్లె గ్రామం వద్ద గాలేరు నగరి వరద కాలువ 40వ ప్యాకేజికి చెందిన రెండవ సొరంగ మార్గాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన సొరంగ మార్గం వద్ద పైలాన్‌ను ఆవిష్కరించారు. రెండవ సొరంగ మార్గంలోని 2 సొరంగాల్లో నుంచి ఒక్కొక్క దాంట్లో 10వేల క్యూసెక్కుల ప్రకారం మొత్తం 20వేల క్యూసెక్కుల నీటిని అవుకు రిజర్వాయర్‌కు వై.ఎస్ జగన్ విడుదల చేశారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో

మిగతా 2లో

# ఆక్రమణలకు అడ్డా.. నాగులదిన్నె ఏటి గడ్డ

- వంతెన రాగానే అక్రమ లే అవుట్‌లు
- శ్మశానాలు వదలని అక్రమార్కులు
- దర్జాగా కబ్జాలు..అనుమతుల మాట దేవుడెరుగు..



లే అవుట్ వేసిన దృశ్యం

**నందవరం (ఎమ్మిగనూరు మేజర్‌న్యూస్ ప్రతినిధి) :** నందవరం మండలంలో వ్యాపారపరంగా అభివృద్ధి చెందుతున్న నాగులదిన్నెలో అక్రమార్కులకు అడ్డాగా మారింది.. రియల్‌దందా ఊపందుకుంటుంది.. కేవలం 7,344 జనాభా ఉన్న గ్రామంలో ప్రతి బుదవారం వారపు సంత లక్షల్లో వ్యాపారాలు కొనసాగుతాయంటే అక్కడికి తెలంగాణా, గ్రామం చుట్టు ఉన్న 24 పల్లెలకు కేంద్రబిందువు.. ఏటిగడ్డ రెండు రాష్ట్రాలను కలిపే కేంద్రం.. ఇప్పటికే మూడు పెట్రోల్ బంకులు,మూడురైసు మిల్లులు, ఉన్నాయి. వ్యాపారపరంగా మండల కేంద్రం నందవరం కంటే ఎన్నోమెట్టు ఎక్కవనే.. ఇదే ఆ గ్రామం 2009 వరదల్లో పూర్తిగా కొట్టుకుపోయినా వంతెన పుణఃనిర్మాణంతో

మిగతా 2లో

## వలస బాట పట్టిన

# వ్యవసాయ కూలీలు



టిప్పర్ లారీలో వలస వెళ్తున్న వ్యవసాయ కూలీలు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం నెరణికి తాండ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు గురవారం తమిళనాడు ప్రాంతానికి వలస బాట పట్టారు. గ్రామంలో పనులు లేక పస్తులు ఉండలేక గ్రామానికి

మిగతా 2లో

# ఎవరి ధీమా వారిదే..

- సీట్ల కోసం నేతల పాట్లు
- వైసీపీ,టీడీపీ నేతల్లో గుబులు




**కోడుమూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎన్నికల సమయం ముంచుకోస్తుంది. వైసీపీ అధినేత సీఎం జగన్ ముందస్తు ఎన్నికలకే మొగ్గు చూపుతున్నారన్నా సంకేతాలు బలంగావినిపిస్తుండగా, మరోవైపు జైలు నుండి విడుదలైన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పార్టీలో అన్నింటిని చక్కదిద్దుకొని ఎన్నికల కమీషన్ రాష్ట్రంలో ఎన్నికల కు ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా సిద్దంగా ఉండేలా టీడీపీ పార్టీ శ్రేణులను సిద్ధంచేశారు. దీంతో వైసీపీ, టీడీపీ పార్టీల నేతల్లో అసెంబ్లీ టికెట్ తమదంటే తమదని ఎవరికివారు ధీమాతో వున్నారు. తమదైనశైలిలో సీట్లు దక్కించుట కొరకు నేతలు ఇప్పటినుండే పడరాని పాట్లు పడుతున్నారు. పార్టీ అధిష్టానం అసెంబ్లీ వారీగా నిర్ణయించిన సర్వేలల్లో కోడుమూరు నుండి నా పేరు ముందు ఉందంటే కాదు నా పేరు ముందు ఉందని ఒకర్నిమించి మరొకరు తమ అనుచరవర్గం దగ్గర గొప్పలు చెప్పుకుంటూ నియోజకవర్గంలోని ఏ గ్రామాల్లోనైనా చిన్నపాటి కార్యక్రమాలు జరిగినా నేతలు గద్దల్లా వాలిపోయి ఈ సారి టికెట్ మనకే అని కార్యకర్తలకు చెప్పుకుంటున్నారు. అది నమ్మిన అనుచరవర్గం కొందరు టపాసులు కాల్చుకొని సంబరాలు చేసుకోగా, మరి కొందరైతే షోషల్ మీడియాలల్లో తమనాయకుని పేరు చెక్కర్లు కొడుతోందని సంబరపడుతున్నారు. ఒకవైపు ఇలా ఉంటే మరోవైపు నేతల గుండెల్లో గుబులు ఆరంభమైంది. సర్వేలల్లో తమపేరు ఎక్కడ లేకుండా పోతోందోనని, వెనుకబడిపోతోందోనని ఇతరులు తమను వెనక్కునెట్టి ముందుకు దూసుకువెళ్తారో అనేఅయోమయం, సంధిగ్ధంలో వున్నారు. ముందుగానే పార్టీ నిర్ణయంచిన ప్రతికార్యక్రమాల్లోనూ పాల్గొంటున్నారు. తన బలగంఎంత ఉందోనని

మిగతా 2లో

సూర్య

శుక్రవారం 01 డిశంబర్ 2023

# వలసబాట పట్టిన వ్యవసాయ కూలీలు

(మొదటిపేజి తరువాయి..)

చెందిన 40 వ్యవసాయ కుటుంభాల కూలీలు రెండు రోజులుగా టిప్పర్ లారీలో మూటముళ్ళేను కట్టుకుని వలస బాట పట్టారు.తమిళనాడు ప్రాంతంలో కాఫీ గింజలను నాటనాడానికి వలస వెళ్తున్నట్లు కూలీలు తెలిపారు.రోజుకు కూలీ రూ.250 నుండి 300 వరకు వస్తుందని చెప్పారు.గ్రామంలో ఉపాధి పనులు కల్పించిన కూలీ గిట్టదు సమాయానికి కూలీ అందదని తమిళనాడులో చేసిన పనికి రోజు వారిగా కూలీ ఇస్తారని అందుకే ఆ ప్రాంతానికి వలస వెళ్తున్నామన్నారు.మళ్లీ మార్చి నెలలో గ్రామాల్లో దేవరకు వస్తామన్నారు.వ్యవసాయ కూలీలు వలస వెళ్ళడంతో గ్రామాలు ఖాళీ అవుతున్నాయి.

# ఎవరి ధీమా వారిదే..

(మొదటిపేజి తరువాయి..)

తెలియజేప్పేందుకు ఆరాటపడుతున్నారు. గ్రామల్లోని చోటమోటా నాయకులను కలుసుకొని ముచ్చట్లు పెడుతున్నారు. వైసీపీ నాయకులు నియోజకవర్గంలోని ప్రతిగ్రామంలోను జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమం ధ్వారా జగన్ అధికారంలోకి రాకముందు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలుచేశార ని, రానున్నరోజుల్లో కూడా నువ్వే సియం అని నువ్వే మా నమ్మకం అనేరకంగా ప్రజలకు తెలియజేస్తుండగా, టీడీపీ నేతలు బాబు షూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమం ప్రతి పల్లెల్లో నూ చేపట్టారు. మీ భవిష్యత్ కు బాబు గ్యారెంటీ ఇస్తున్నారని టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాలను అమలుచేస్తామని ప్రజలకు వివరిస్తున్నారు. వైసీపీ, టీడీపీ లల్లో టికెట్ ఎవరికి దక్కుతుందో, అధికారం లోకివస్తే ఇచ్చిన వాగ్దానాలను ఎవరు అమలు చేస్తారో చూద్దాం.

# రేషన్ సక్రమంగా అందించాలి

**పాములపాడు, మేజర్ న్యూస్ :** మండలంలోని ఎండియు ఆపరేటర్లు వాహనాల ద్వారా ప్రజలకు రేషన్ను సకాలంలో సక్రమంగా పంపిణీ చేయాలని డీఎస్ఓ వెంకటరాముడు అన్నారు గురువారం నాడు మండల కేంద్రంలోని తహాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రత్న రాధిక ఎంపీడీవో గోపికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రేషన్ డీలర్ల యం డి యు ఆపరేటర్ల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 17వ తేదీలోపు రేషన్ అందించాలని ప్రతి రోజు 120 కార్డులకు పంపిణీ చేయాలని పది కుటుంబాలకు కలిపి ఒకచోట రేషన్ అందించాలని తెలిపారు డిసెంబర్ 1 నుండి కందిపప్పు రాగులు పంపిణీ చేస్తారని తెలిపారు ఈ సందర్భంగా ఎండియు ఆపరేటర్లు మాట్లాడుతూ దాదాపు ఏడాది కాలంగా తమకు జీతాలు రావడం లేదని వాపోయారు దీంతో త్వరలోనే వస్తాయని సర్ది చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎస్ డిటి శ్రీనివాసులు వీఆర్వోలు రేషన్ డీలర్లు ఎం డి యు ఆపరేటర్లు పాల్గొన్నారు.

# చంద్రబాబును సిఎంగా గెలిపించుకుందాం

**మండల టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య**



పథకాల గురించి మహిళలకు వివరిస్తున్న టిడిపి నాయకులు

**ప్యాపిలి, మేజర్న్యూస్:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చుకొని నారా చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకొని, అభివృద్ధికి బాటలు వేసుకుందామని మండల టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని కలచట్ల గ్రామ పంచాయితీ పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో బాబష్యూరిటీ....భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రకటించిన మేనిఫెస్టోను కరపత్రాల ద్వారా ప్రజలకు అందించి, పథకాల గురించి వివరించారు. టిడిపి నాయకులు కలచట్ల ప్రసాద్, రామచంద్రుడు, వెంకటరాముడు, రామాంజినేయులు,శేఖర్, పాల్గొన్నారు.

# ఆక్రమణలకు అడ్డా .. నాగులదిన్నె ఏటిగడ్డ

(మొదటిపేజి తరువాయి..)

చుట్టు ఉన్నగ్రామాలతో పాటు ఎమ్మిగనూరు పట్టణ ంలోని రియల్టర్లు అక్కడ భూములు కొని అక్రమ వేంచర్లకు దారులు వేసుకుంటున్నారు.. హిందూ స్మశాన వాటికలను వదల కుండా వంతెన ప్రదాన రహదారుల్లో కబ్జాలకు పాల్పడుతున్నారు. నాగలదిన్నె గ్రామానికి చెందిన ఓ వర్తకుడు ప్పటికే ఓ స్వశాన బాలికను కబ్జా చేసి దుకాణ సముదాయం ఏర్పాటు చేసుకుంటు ఉన్నారు అ సమస్య కోర్టుల్లో ఉన్న సంగతి తెలిసిందే.. అది కోర్టులో ఉండగానే మరో స్మశాన వాటిక సమీపంలో మేయిన్ రోడ్డునందు వేంచర్ వేసి నామదారుల స్మశాన వాటికను కబలించేశారు ఎమ్మిగనూరుకు చెందిన ఓ వ్యాపారి.. ఇప్పటికే ఓ వ్యక్తి రెండు స్మశాన వాటికలు, కబ్జా చేసి దర్జాగా ఉంటే మరో కబ్జా జరుగుతున్నా అదికారులు పట్టించుకోకుండా ఉండటం గమనార్హం.. గ్రామ పంచాయితీ అనుమతులు లేకుండానే ఆక్కడ 3 వెంచర్లు వెలిశాయి.. రెవిన్యూ అధికారుల నుండి ఎన్ఏ చేయించుకున్న పాపాన కూడా పోలేదు.. వెంచర్ అప్రువల్ లేకుండా అమ్మకాలకు నాంది పలుకుతున్నారు. రియల్దందాకు అనుకూలం అయిన నాగులదిన్నెలో గ్రామ పంచాయితీ ఉందా.. లేదా అన్న చందంగా మారుతూ వచ్చింది.. అక్కడ ఎవరు ఎన్ని అక్రమాలు చేసినా అడిగే నాధుడే లేదు అన్నది వ్యాపారులకు తెలిసిన సత్యమే..ఇదే అదునుగా వ్యాపారాలను అక్రమంగా మార్చుకుని.. ఆదాయాన్ని స్వర్గదామంగా మార్చుకుంటున్నారు..

**రెగ్యూలర్ అధికారులు లేకనే .. ఆక్రమణలకు ఆజ్యం :** మండల వ్యవస్థలో నాగులదిన్నె గ్రామం పెద్దది.. అక్కడ రెగ్యూలర్ గ్రామ కార్యదర్శి, రెవిన్యూ అధికారి( విఆర్ఓ)లు లేకనే అక్రమదారులది ఆడిందే ఆట.. ఆడిందేపాట మారిందనే చెప్పవచ్చు.. విఆర్ఓ వీరేష్ సస్పెండ్కు గురి అయ్యికూడా నెలరోజులు గడిచిపోయింది.. ఆస్థానంలో మరో విఆర్ఓను నియమించక పోవడంపై గ్రావస్తులు ఆవేదన చెందుదున్నారు.. ఇక



గ్రామ కార్యదర్శి అనారోగ్య కారణాలతో బదిలీపై ఆనందరాజు వెల్లిపోతే అక్కడ కనకవీడు కార్యదర్శి రామారావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు.. ఇలా అధికారులు లేకపోవడం గ్రామంలో అభివృద్ధికి గ్రహణంపట్టి..అక్రమణదారులకుగ్రహణంవిడిచినట్టుగా కనిపిస్తుంది..

**అధికారులు డీలా.. ఆక్రమణలు భళా..! :** గ్రామాని 1992 నవంబర్ 119 తేదిన తుంగభద్ర వరదలు వస్తే దాదాపు 685 కుటుంబాలను సరక్షితమైన ప్రాంతానికి తరలించే క్రమంలో భూమి కోనుగోలు చేశారు సర్వే నంబర్ 110.బి నందు 18 సెంట్లు స్తలం దర్జాగా కబ్జాచేసి మాజీ మంత్రి బివి మోహన్రెడ్డి వేసిన ఓహెచ్ఆర్ శిలాపలకం కూలదోసినా అడిగే నాథుడే లేదు.. 2009 వరదల్లో పుణరావాసం కల్పించిన దానిలో కూడా కబ్జాల పర్వం మొదలైనా పట్టించుకోరు.. ఎవరి పట్టా ఎవరు దోచుకుంటున్నారో అర్థకావడంలేదు.. ఖాళీ స్థలాలు ఉంటే చాలు వాటినీ దోచేస్తున్నారు.. దంతా రెవిన్యూ అధికారులు హెచ్చరిస్తున్నా అక్రమార్కులు మాత్రం పెడచేవిన పెట్టి పనులు కానిచ్చేస్తున్నారు.. స్మశానం కాపాడాలని ఉన్నత అధికారులు కంచె ఏర్పాటు చెయ్యమని ఆదేశాలు ఇస్తే అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.. ఇదంతా అధికారులు వైపల్యానికి తార్కానం అనే చెప్పవచ్చు..

# శ్రీ భక్త కనకదాసు కీర్తనలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయి

(మొదటిపేజి తరువాయి..)

నగర మేయర్ బి.వై.రామయ్య, డీఆర్ఓ మధుసూధన్రావు, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటలక్ష్మి, వివిధ కుల సంఘాల నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ సంజీవకుమార్ మాట్లాడుతూ భక్త కనకదాసు జయంతి ఉత్సవాలను ఇంత బ్రహ్మాండంగా జరగడానికి కారకులైన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. భక్త కనకదాసు గొప్ప క్షత్రియుడని, ఇప్పటి వరకు 240 కీర్తనలు రచించారన్నారు. ఇలాంటి మహానీయులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలతో యువత రాణించాలన్నారు. సమాజంలో విద్యార్థులు చరిత్రను చదవడమే కాకు ండా చరిత్రను సృష్టించేలా తయారు కావాల న్నారు. ఎమ్మెల్సీ బీటీనాయుడు మాట్లాడుతూ భక్త కనకదాసు కీర్తనలు అందరూ ఆదర్శంగా తీసుకొని పాటిస్తున్నారన్నారు. ఆయన కీర్తనలు ప్రపంచానికి ఆదర్శంగా యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ భక్త కనకదాసును ఆదర్శంగా తీసుకొని అందరూ ముందుకు వెళ్లాలన్నారు. యువతకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, బ్యాంకులు కూడా వారికి రుణాలు మంజూరు చేసి వ్యాపారవేత్తలుగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతోపాటు వారికి అన్ని విధాల సహాయ, సహకారాలు అందజేయడం జరుగుతుంద న్నారు. నగర మేయర్ బి.వై.రామయ్య, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈ



మాట్లాడుతున్న కర్నూలు ఎంపీ సంజీవకుమార్

కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, బీసీ సంఘం జనరల్ సెక్రట రీ నక్కలమిట్ట శ్రీనివాసులు, రాష్ట్ర మాదాసు కురువ సంఘం ప్రెసిడెంట్ తిరుమలేష్, రాష్ట్ర కురువ సంక్షేమ సంఘం నాయకులు గడ్డం, రాష్ట్ర వడ్డెర సంఘం ప్రెసిడెంట్ లక్ష్మికాంతం, రాష్ట్ర వాల్మీకి సంఘం ప్రెసిడెంట్ శ్రీనివాసులు, శ్రీనివాసరావు, వివిధ కుల సంఘాల రాష్ట్ర, జిల్లా మండలాల్లోని నాయకులు, వివిధ కులా సంఘాల డైరెక్టర్లు పాల్గొన్నారు.

# అవుకు రెండవ సొరంగ మార్గం ప్రారంభం

(మొదటిపేజి తరువాయి..)

567కోట్ల రూపాయలతో ఈ సొరంగ మార్గాలను పూర్తి చేయడం జరిగింది. మొదట 2007లో 401 కోట్ల అంచనా వ్యయంతో ప్రాంరభించబడిన ఈ సొరంగ మార్గం పనులను దాదాపు 15 సంవత్సరాల తరువాత 567కోట్ల రూపాయల అంచనా వ్యయానికి చేరుకొని పూర్తి కావింపబడ్డాయి. అనంతరం ఆయన రెండవ సొరంగం పనుల ఫోటో ఎగ్జిబిషన్ను ఇంజనీరింగ్ చీఫ్ నారాయణ రెడ్డి వివరిస్తుండగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరద జలాలను వొడిసిపట్టి రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే సంకల్పంతో ప్రజలకు సాగు, త్రాగు నీటి అవసరాలను తీరుస్తూ లక్షలాది మంది రైతులకు మేలు చేయడానికై దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి తలపెట్టిన జలయజ్ఞంలో భాగంగా మరో మైలురాయిగా ఈ సొరంగ మార్గం పనులను పేర్కొనవచ్చు. గాలేరు నగరి సుజల స్రవంతి పథకం ద్వార గండికోట, వామికొండ, సర్వరాయ సాగర్ , మైలవరం, పైడిపాలెం రిజర్వాయర్లకు రోజుకు ఒక టీఎంసీ చొప్పున అదనపు నీటి సరఫరాకు ఈ సొరంగ మార్గాల ద్వార అవుకు రిజర్వాయర్లోనికి చేరిన నీరు 47వ ప్యాకేజి ద్వార చేరుతోంది. ఉమ్మడి కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో 2.60లక్షల ఎకరాలకు సాగు నీరు, 445 గ్రామాల్లోని 20లక్షల మందికి త్రాగునీటి సరఫరా కూడా ఈ పథకం ద్వార జరుగుతోంది. ముఖ్యమంత్రి సొరంగాలను ప్రారంభించి స్థానిక నాయకులతో తదితరులతో సమావేశమయ్యారు. స్థానికంగా అవుకు రాజవంశీకుడైన నంద్యాల త్రివిక్రమ వర్మ ఎమ్మెల్యే రామిరెడ్డి ద్వార ముఖ్యమంత్రిని కలిసి అవుకు రిజర్వాయర్కు తమ పూర్వీకుడైన తిమ్మరాజు రిజర్వాయర్గా నామకరణం చేయాలని కోరినట్లుగా తెలుస్తోంది. స్థానికంగా ఉన్నటువంటి యువజన నాయకుడు చల్లా విఘ్నేశ్వర రెడ్డి, ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రా రెడ్డి, జెడ్పిటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి ముఖ్యమంత్రిని స్థానికంగా కలిసిన వారిలో ఉన్నారు.



సి.ఎంను స్వాగతిస్తున్న నంద్యాల జిల్లా కలెక్టర్



సి.ఎం జగన్తో రాజవంశీకుడు ఎన్.త్రివిక్రమ వర్మ



ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సి.ఎం జగన్,వైసీపీ నాయకులు

# విత్తన శుద్ధి కేంద్రాల తనిఖీలు



విత్తన శుద్ధి కేంద్రాలలో విత్తనాలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిలీల్లా వ్యవసాయాధికారి ఆదేశాల మేరకు రెండు రోజులుగా వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్, మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు కలిసి మండలంలో గల పత్తి విత్తన శుద్ధి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా భవ్య సీడ్స్, వినాయక ఆగ్రో ఏజెన్సీస్, బబ్బూరి ఆగ్రో ఇండస్ట్రీస్ విత్తన శుద్ధి కేంద్రాలలో తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన కంపెనీల విత్తనాలు మాత్రమే ప్రాసెసింగ్ చేయాలని, విత్తన శుద్ధి చేసే ప్రతి ఒక్కరూ కాలుష్య నియంత్రణా మండలి నుంచి అనుమతులు పొంది ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వినాయక ఇండస్ట్రీస్‌లో 3ల్యాబ్‌లలో హెచ్‌టి కాటన్ స్ట్రీవ్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో హెచ్‌టి నెగెటివ్ వచ్చిందనితెలిపారు. విత్తన శుద్ధి యజమానులు అన్ని రిజిష్టర్లు నిర్వహించాలని తెలిపారు. అలాగే విత్తన శుద్ధి పూర్తయిన తరువాత మిగిలిన రెమినెస్ట్ విత్తనాలకు సంబంధించి కూడా రిజిష్టర్ నిర్వహించాలని తెలిపారు. నిబంధనలను అతిక్రమిస్తే విత్తన చట్టం కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చెరువు నీటికి అడ్డుకట్ట వేయండి



మాట్లాడుతున్న సిపిఎం పార్టీ నాయకులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలోని శింగరాజుపల్లె గ్రామంలో ఉన్న గంగరేగువాగు చెరువు నీటిని ఆయిల్ ఇంజన్ల ద్వారా వాడుకోకుండా అడ్డుకట్ట వేయాలని ఏపీ రైతు సంఘం నాయకులు సంజీవరాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు స్వాములు తెలిపారు. గురువారం గ్రామానికి చెందిన పలువురు రైతులతో కలిసి తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువు పూర్తి అయి 13 సంవత్సరాలు పూర్తి అయినా ఇరిగేషన్ అధికారులు తమ పరిధిలోకి తీసుకోకపోవడం వల్ల ఆయకట్టు రైతులకు ప్రతి ఏటా అన్యాయం జరుగుతుందన్నారు. చెరువులో డెడ్ స్టోరేజ్‌లో నీటి నిల్వలు ఉన్నా ఆ నీటిని ఆయిల్ ఇంజన్ల ద్వారా అక్రమంగా పైపుల ద్వారా తరలిస్తున్నారని తెలిపారు. ఆయిల్ ఇంజన్‌ల ద్వారా సుదూ రంలో ఉన్న మెట్ట భూములకు శ్రీశైలం నీటి మునక భూములకు ఇంజన్ మోటర్ల ద్వారా తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలోని రైతులు అందరు కలిసి ఒక కమిటిగా ఏర్పడి సెప్టెంబరు నెలలో ఆయిల్ ఇంజన్లు వేయకుండా నిర్ణయించడం జరిగిందన్నారు. రెవెన్యూ అధికారులు ఆయిల్ ఇంజన్ల ద్వారా నీటిని తరలించరాదని గ్రామంలో దండోరా వేయించడం జరిగిందన్నారు. అయినప్పటికీ కొందరు రైతులు ఆయిల్ ఇంజన్ల ద్వారా నీటిని తరలిస్తున్నారని వారిపై చర్యలు తీసు కోవాలని అన్నారు. జిల్లా అధికారులు స్పందించి ఆయకట్టు రైతులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు దాసు, సోమేష్, రమణ, రాముడు, గోపాల్, మురళీ పాల్గొన్నారు.



# కోసిగిలో యువకుడు దారుణ హత్య

**- తెల్లవారుజామున కాపుకాచి హత్య**

**- పరారీలో హంతకులు.. డాగ్ స్క్వాడ్.. క్లూస్ టీంతో దర్యాప్తు**

**అక్రమ సంబంధమా? లేకా కక్ష సాధింపా?**



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

**కోసిగి, మేజర్‌న్యూస్ :** ఉన్న ఒక్క కొడుకుని పొట్టన పెట్టుకొన్నారు. మాకు దిక్కు ఎవరు అయ్యా.. మా కుటుంబానికి దిక్కు లేక భార్య ఇద్దరు ఆడపిల్లలు అనాధలయ్యారం టూ తల్లి గుండెలు బాదుకుంటు బోరున విలపిస్తున్న సంఘటన కోసిగి గ్రామంలో చోటు చేసుకొంది. వివరాల్లోకి వెళితే... కోసిగి గ్రామంలో 9వ వార్డులో గాంధీనగర్ కాలనీలో నివాసం ఉంటున్న జిల్లడాకుల నాగరాజు అనే యువకుడిని గురువారం గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసి పరారయ్యారు. నాగరాజు అనే యువకుడు గ్రామంలో ఇనుము, సిమెంట్ దుకాణంలో కూలీ పని చేస్తుకుంటున్నాడు. గత 3 సంవత్సరాల క్రితం కోల్మన్‌పేట గ్రామానికి చెందిన పద్మ అనే యువతితో వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ప్రతి రోజు కూలీ పనులు చేస్తుకుంటూ సుఖంగా జీవనం సాగిస్తున్నారు. అయితే మృతుడు నాగరాజు గురువారం తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కాపుకాచి వేట కొడవళ్లతో నరికి పరారయ్యారు. తన కొడుకు బహిర్భూమికి వెళ్లి చాలా సమయం అయ్యిందని ఎదురు చూస్తున్న తన తల్లికి నీ కొడుకుని బహిర్భూమి దగ్గర నరికి చంపారని స్థానికులు తెలపడంతో వెళ్లి చూసి గుండెలు బాదుకుంటూ బోరున విలపించారు. విషయం తెలుసుకున్న డిఎస్‌పి సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో దర్యాప్తు చేపట్టారు. అయితే యువకుడు హత్య అక్రమ సంబంధం వల్ల జరిగిందా? లేక కక్ష సాధింపుతో చేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ మహంకాళి దేవాలయం నిర్వహణకు రూ.50 వేలు విరాళం

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** హొలగుంద పట్టణంలో చేరువుకట్ట దగ్గర ఉన్న మహంకాళి దేవాలయంలో గాయత్రి మాత దేవాలయం నిర్వహణకు ఉమ్మడి కర్నూలు జిల్లా పంచాయతీ రాజ్ జోనల్ అధ్యక్షులు జడ్పిటిసి విరుపాక్షి 50 వేలు విరాళం అందించారు.గురువారం హొలగుంద పట్టణంలో గ్రామస్థుల విన్నపం మేరకు దేవాలయం ను సందర్శించి పురాతన కాలం నుండి ఉన్న మహంకాళి దేవాలయం జీర్ణోద్దారణ చేయుటకు పెద్దలు పూనుకోవడంతో వారి ఆహ్వానం మేరకు దేవాలయంను సందర్శించి ఆలయం నిర్మాణంకు రూ.50 వేలు అందించారు. అంతకుముందు పట్టణంలో కురువ సోదరులు నిర్వహించిన భక్త కనకదాసు జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మల్లికార్జున, ఓబులేసు, నాగప్ప, లోకనాథ్, గ్రామస్థులు పాల్గొన్నారు.



మహంకాళి దేవాలయం నిర్వాహకులకు 50 వేలు విరాళం అందిస్తున్న జడ్పిటిసి విరుపాక్షి

# నగరంలో దారుణ హత్య



మృతిచెందిన ప్రభాకర్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని బిర్లాగేట్ సమీపంలో బుధవారం రాత్రి దారుణ హత్య జరిగింది. వివరాల్లోకి వెళితే.. కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామానికి చెందిన మల్లెపోగు ప్రభాకర్(48) అనే వ్యక్తి గతకొంతకాలంగా బిక్యాంపులోని పాత క్వార్టర్స్‌లో ఉంటూ పెయింటర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ప్రభాకర్ బిర్లాగేట్ వద్ద ఉన్న జ్యోతిరావుపూలే విగ్రహం దగ్గర్లో ఉండగా గుర్తు తెలియని వ్యక్తి వచ్చి ఇటుకలతో తలపై కొట్టి సైకిల్‌పై వెళ్లిపోయాడు. స్థానికులు 108కు ఫోన్ చేయగా ఆసుపత్రిలో చేర్పించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీనిపై 3వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని సీఐ మురళీధర్‌రెడ్డి తెలిపారు.

# కోతమిషన్ బోల్తా పడటంతో ఇద్దరు మహిళలు మృతి



**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** మండలంలోని రేవనూరు గ్రామంలో గురువారం జరిగిన ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతి చెందినట్లు రేవనూరు ఎస్సై కల్పన తెలిపారు. పోలీసుల వివరాల మేరకు రేవనూరు గ్రామానికి చెందిన 5 మంది వ్యవసాయ కూలీలు మినుము పంటను కోసేందుకు మినుము కోత మిషన్ పై వెళ్లారు. తిరిగి వస్తున్న సమయంలో మినుము కోత మిషన్ గ్రామ శివార్ల లో ప్రమాదవశాత్తు కోత మిషన్ బోల్తాపడటంతో గ్రామానికి చెందిన వెంకటసుబ్బమ్మ (50), కుమారి (30) అనే మహిళలు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ఈ ప్రమాదంలో సుబ్బమ్మ, నరసమ్మ, జహినాబి అనే మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.



# లింగేశ్వరరెడ్డి లీలలు ఎన్నో?

- బయటకు వస్తున్న బూతు వీడియోలు
- ముందుకు రాని బాధితులు
- చర్యలు తీసుకోని పోలీసులు
- అమ్యామ్యాలు దండుకొని మిన్నకుండిపోయారన్న ఆరోపణలు
- లింగేశ్వరరెడ్డి కేసు సమాప్తమా?

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలోని నారాయణ కళాశాల కోర్‌డీన్ లింగేశ్వరరెడ్డి రాసలీలల వీడియోలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. కొద్ది రోజులుగా నగరంలో ఇది సంచలనం సృష్టిస్తోంది. కళాశాలలోని మహిళా అధ్యాపకులను, విద్యార్థినిలను లొంగదీసుకొని తన ఛాంబర్‌లో ఆయన చీకటి కార్యక్రమాలు సాగించినట్లు వీడియోలు కొన్ని బయటకు వచ్చాయి. ఆయనపై గతంలోనూ అనేక ఆరోపణలున్నాయి. కళాశాలలో పని చేసే కొందరు సిబ్బంది డీన్ గదిలో ఏర్పాటు చేసిన రహస్య కెమెరాల్లో బంధించిన అనేక వీడియోలు బహిరంగమై విద్యార్థినిలు, మహిళా అధ్యాపకుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. కళాశాల డీన్‌కు వ్యతిరేకంగా పావులు కదిపిన కొందరు ఉద్యోగులు ఆయనను బెదిరించి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకున్నారు. అనంతరం వారి ద్వారా ఆయా వీడియోలు మరికొంత మందికి చేరాయి. వారూ కళాశాల డీన్‌ను బ్లాక్‌మెయిల్ చేసే ప్రయత్నం చేశారు. బ్లాక్‌మెయిలర్స్ పెరిగి పోవడంతో తనకున్న బలంతో కొందరు పోలీసుల సహకారంతో ఈ వ్యవహారానికి ఫుల్‌స్టాప్ పెట్టేందుకు కళాశాల డీన్ ప్రయత్నించినట్లు తెలుస్తోంది. కోర్‌డీన్‌ను బ్లాక్‌మెయిల్ చేసిన ఉద్యోగులపై పోలీసులు బైండోవర్ కేసు నమోదు చేశారు. బ్లాక్‌మెయిల్ చేసిన వారిపై కేసులు నమోదు చేసిన పోలీసులు ఆ బ్లాక్‌మెయిలర్లు కోర్‌డీన్‌ను ఎందుకు అలా చేశారనే విషయంపై విచారణ జరకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కేవలం బాధితులెవరూ ఫిర్యాదు చేయకపోవడంతోనే తాము కోర్‌డీన్ లింగేశ్వరరెడ్డిపై కేసు నమోదు చేయడం లేదని పోలీసులు చెబుతున్నారు. అయితే, కోర్‌డీన్ రాసలీలల వీడియోలు పోలీసుల వద్ద ఉన్నట్లు తెలుస్తోంది.

**కళాశాలలో ఏం జరిగింది?:** నగరంలోని రాజ్‌విహార్ సర్కిల్‌లో నారాయణ జూనియర్ కళాశాల ఉంది. కళాశాల కోర్‌డీన్‌గా లింగేశ్వరరెడ్డి పనిచేస్తున్నారు. లింగేశ్వరరెడ్డి కళాశాలలో పనిచేసే మహిళా అధ్యాపకులు, చదువుకునే విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవాడు. మహిళా అధ్యాపకులను జీతం ఎక్కువగా ఇస్తా, ప్రమోషన్ ఇస్తానంటూ వారికి ఎర వేసి లొంగదీసుకునేవాడు. అంతే కాక విద్యార్థినిలను కూడా తన దారిలోకి తెచ్చుకునేందుకు వారికి మార్కులు ఎక్కువగా వేస్తాననంటూ ఆశ చూపేవాడు. కళాశాలలోని తన ఛాంబర్‌లో రాసలీలలు జరిపేవాడు.

**వీడియోలు ఎలా బయటకు వచ్చాయి?:** లింగేశ్వరరెడ్డిపై గతంలో కూడా కొన్ని వివాదాలు ఉన్నాయి. లింగేశ్వరరెడ్డి చేస్తున్న చర్యలను గమనించిన అక్కడి కిందిస్థాయి సిబ్బంది ఆయన ఛాంబర్లో స్పై కెమెరాలు ఏర్పాటు చేశారు. మహిళా అధ్యాపకులు, విద్యార్థినిలతో జరిపిన తంతు అంతా రికార్డు చేశారు. ఈ రికార్డులను చూపించి లింగేశ్వరరెడ్డిని బెదిరించి నజీర్, గోపిక్రిష్ణలు భారీ మొత్తంలో డబ్బులు, స్థలం ఇప్పించుకున్నారు. దీంతో ఈ విషయం కాస్త సద్దుమణిగింది. సద్దుమణిగిన విషయం కాస్త రెండు నెలల తర్వాత తిరిగి బయటకు వచ్చింది. చంద్రశేఖర్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, శ్రీనివాసులు తమ వద్ద వీడియో ఉన్నాయంటూ డబ్బులు ఇవ్వాలని బ్లాక్‌మెయిల్ చేయడం ప్రారంభించారు. దీంతో లింగేశ్వరరెడ్డి డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక తన స్నేహితుడైన ఓ సీఐ ద్వారా బ్లాక్‌మెయిలర్లను పోలీసుస్టేషన్‌కు పిలిపించి సమస్యను సద్దుమణిపించేందుకు చర్యలు తీసుకున్నారు. ఇది కాస్త బయటకు రావడంతో వీడియోల బాగోతం చర్చనీయాంశంగా మారాయి.

**ముందుకు రాని బాధితులు.. చర్యలు తీసుకోలేమంటున్న పోలీసులు:**

వీడియోల వివాదంలో బాధితులు ముందుకు రావడం లేదని తెలుస్తోంది. ఎక్కడ ఫిర్యాదు చేస్తే తమ పరువుపోతుందని బాధితులు ముందుకు రావడం లేదు. దీంతో పోలీసులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. లింగేశ్వరరెడ్డి లీలలకు సంబంధించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నా బాధితులు ఫిర్యాదు చేయలేదన్న కారణంతో పోలీసులు ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు. ఇదిలా ఉండగా పోలీసులు లింగేశ్వరరెడ్డి నుంచి భారీ మొత్తంలో అమ్యామ్యాలు దండుకొని సమస్యను సద్దుమణిగించేందుకు చూస్తున్నారన్న ఆరోపణలు న్నాయి. అన్ని ఆధారాలు పోలీసుల వద్ద ఉన్నా లింగేశ్వరరెడ్డిని అరెస్టు చేయకపోవడానికి కారణం ఇదేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరీ ఈ విషయంలో బాధితులకు న్యాయం జరుగుతుందా.. లింగేశ్వరరెడ్డి కేసు నుంచి బయటపడతాడా లేక అరెస్టు అవుతారా అన్నది వెయ్యి డాలర్ల ప్రశ్నగా మారింది.

# వైభవంగా శ్రీకాశీవిశ్వేశ్వరస్వామికి అన్నాభిషేకం



శ్రీకాశీవిశ్వేశ్వరస్వామికి అన్నాభిషేకం చేస్తున్న భక్తులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ కోదండ రామాలయం ఆవరణంలో ఉన్న శ్రీకాశీ విశాలాక్షి సమేత శ్రీకాశీవిశ్వేశ్వరస్వామికి శ్రీభగవత్‌సేవా సమాజ్ విశేషంగా అన్నాభిషేకం నిర్వహించారు. స్వామి జన్మనక్షత్రం ఆర్ద్రను(అరుద్ర) పురస్కరించుకుని స్మార్థ పండితుడు యాదవల్లి కార్తీకేయ శర్మ ఆచార్యత్వంలో వేద మంత్రాలతో మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం, నమకం చమకం, పాలాభిషేకం నిర్వహించిన అనంతరం స్వామివారికి ఆలయ అధ్యక్షులు సూరయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అన్నాభిషేకం చేశారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది అనే సామెత ప్రకారం స్వామివారికి అన్నాభిషేకం చేస్తే ఎలాంటి లోటు ఉండదని చెప్పారు. అనంతరం శ్రీకాశీవిశాలాక్షి అమ్మవారికి కుంకుమార్చన ఏర్పాటు చేశారు. మహిళలు పెద్ద ఎత్తన పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



అన్నాభిషిక్తుడైన శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి

## మహానందీశ్వరునికి శాస్త్రోత్కంగా అన్నాభిషేకం



మహానంది క్షేత్రంలో నందీశ్వరునికి పూజలు గావిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో వెలిసిన శ్రీ మహానందీశ్వర స్వామి వారికి అన్నాభిషేక కార్యక్రమం శాస్త్రోత్కంగా నిర్వహించారు. గురువారం వేదపండితులు నాగేశ్వరశర్మ, శాంతారాంభట్, హనుమంత శర్మ వేదమంత్రాలతో ప్రధాన అర్చకులు మామిళ్లపల్లి అర్జునశర్మలు ఆలయ ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డిచే అన్నాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పరమేశ్వరుని జన్మ నక్షత్రం ఆరుద్ర నక్షత్రం రోజున ఈ అన్నాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా స్వామి వారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. నందీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి అన్నాభిషేకం నిర్వహించారు. అన్నాభిషేకంలోని అన్నాన్ని వేలాది మంది భక్తులకు ప్రసాద వితరణ గావించారు. ఈ అన్నాభిషేక కార్యక్రమానికి దాతలుగా మహానందికి చెందిన విజయకుమార్, పద్మజ, హరికిషన్‌లు వ్యవహరించారు.

## ముస్లీంలకు పూర్తి చేయని షాదీఖానా నిర్మాణం

### – ముస్లీంలకు హామీలు అమలు చేయడంలో ఎమ్మెల్యే విఫలం



పార్కును పరిశీలిస్తున్న మాజీ టీడీపీ ఇంచార్జీ కృష్ణమ్మ

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** ముస్లీంలకు మాయ మాటలు చెప్పి ఎమ్మెల్యే మోసం చేశారని టీడీపీ మాజీ ఇంచార్జీ గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ, ముస్లీం మైనార్టీ షాదీఖాన నిర్మాణ పనులు వైఎస్సార్ ప్రభుత్వం నాలుగున్నరేళ్లు అవుతున్న ఏళ్లు గడుస్తున్న ఎక్కడ వేసిన గొంగళి అన్న చందంగా మారిందన్నారు. ఆదోని పట్టణంలోని విక్టోరియా పేటలో ఉన్న మహ్మద్ ఆలీ పార్కు, ముస్లీంల మైనార్టీ అబివృద్ధి తెలుగుదేశం హయాంలోనే జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, కర్నూలు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు రామకృష్ణ, పట్టణ ముస్లీం నాయకులు సాదిక్ వలి, వసీమ్, ఖాదర్, సలీం, రసూల్ బాషా, రాఘవరెడ్డి, ఈరన్న, వీరేష్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు



కనకదాసు చిత్ర పటానికి పూజలు నిర్వహిస్తున్న కురువ సంఘం నాయకులు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మొలగవల్లి, పెద్ద హొూతూరు, అరికెర, హొత్తి బెలగల్, మనేకుర్తి ,ఆలూరు గ్రామాల్లో భక్త కనకదాసు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం మొలగవల్లి గ్రామంలో స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయం లో కనకదాసు చిత్ర పటానికి పూలమాల వేసి పూజలు నిర్వహించారు.అనంతరం స్వామి వారి చిత్రపటాన్ని గ్రామ పురవీధుల గుండా గొరవయ్యల నృత్యాలతో ఊరేగించారు. కార్యక్రమంలో కురువ సంఘం నాయకులువైస్ ఎంపిపి శ్రీరాములు, డి.కె. మాణిక్య రెడ్డి,చిన్నఈ రన్న, ధీరేంద్రప్ప, లక్ష్మిరెడ్డి, మారెప్ప, రాంమోహన్, ఛత్రప్ప, వెంకటేష్, సేకన్న, రామాంజనేయులు, రంగన్న, అటక లింగన్న, మనోహర్, లక్ష్మీనారాయణ, ఈరన్న, నాగేంద్ర, హనుమప్ప, చంద్రలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు



వైసీపీ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** వైసీపీ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం 19వవార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్‌జగన్ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతారన్నారు. వైసీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జి గోవర్ధన్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి వీరశంకర్‌రెడ్డి, బీసీ నాయకులు శివరామస్వామి, లక్ష్మిపతి, కల్లూరు అర్బన్ సోషల్ మీడియా కో-కన్వీనర్ సంతోష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధికి చిరునామా టీడీపీనే : మాజీ ఎమ్మెల్యే బుడ్డా

### – బుడ్డా సమక్షంలో 50 కుటుంబాలు టీడీపీలో చేరిక

### – రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే టీడీపీ రావాలి



మాజి ఎమ్మెల్యే బుడ్డా సమక్షంలో టిడిపిలో చేరుతన్న ఇందిరానగర్ కాలనీ వాసులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమాభివృద్ధి కోసం పుట్టిందే తెలుగుదేశం పార్టీ అని, నాడు కులమతాలకు, పార్టీలకు అతీతంగా సేవలందించి అభివృద్ధికి చిరునామాగా తెలుగుదేశం పార్టీ నిలిచిందని శ్రీశైలం నియోజకవర్గ మాజి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఇందిరానగర్ కాలనికి చెందిన అన్నలదాసు రాజు, బుడ్డాస్వామి, మురహరి చిన్న, రవి, గొడుకు అశోక్, మహేష్, సుంకన్నలతో పాటు 50 దళిత కుటుంబాలు వైసిపి పార్టీని వీడి బుడ్డా సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. వీరిని బుడ్డా పార్టీ కండువాలతో సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా బుడ్డా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మా ఎస్సీ, మా ఎస్టీ, మాబిసి అంటూనే వారి తీరని అన్యాయం చేశారని, వివిధ కార్పోరేషన్‌ల ద్వారా యువతకు చేయూతనందిస్తే వాటి కాస్త నిర్వీర్యం చేసి కార్పో రేషన్ నిధులను పక్కదారి మళ్లించి నా ఎస్సీ, నా ఎస్టీ, నాబిసి అంటూ కపట ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. దళిత కాలనీల్లో ఒక్క రోడ్డుగాని, డ్రైనేజి గాని వేసిన పాపాన పోలేదని, దళిత కాలనీల అభివృద్ధికి వచ్చిన నిధులను కాజేసిన ఘనత వైసిపి నాయకులదేనని అన్నారు. వైసిపి ఆగడాలను ప్రజలు గమనిస్తున్నారని, అందుకే స్వచ్ఛంగా టిడిపిలో చేరుతున్నారని అన్నారు. వైసిపి సైకో పాల నకు రోజులు చెల్లాయని, రానున్న ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర భవిషత్ బాగుండాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని, పార్టీ పుట్టిందే బడుగు బలహీన వర్గాల, రైతులు అభ్యున్నతికేనని, నాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుగంగను తెచ్చి వేల ఎకరాల పంట పొలాలను సస్యశ్యామలం చేసి రైతు కుటుంబాల్లో వెలుగులు నింపితే నాడు సిద్దాపురం ఎత్తిపోతల పథకం ద్వారా ఆత్మకూరు ప్రాంత రైతుల్లో ఆనందం నింపామని అన్నారు. రాష్ట్ర భవిషత్‌కు గ్యారెంటీ చంద్రబాబేనని, రానున్న ఎన్నికల్లో బాబును గెలిపించుకొని సైకో నుంచి రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వేణు, నాయకులు గోవింద రెడ్డి, గిరిరాజు, కొప్పరపు రవిప్రసాద్, అబ్దుల్లాపురం బాష, శివ శంకర్‌శర్మ, మైనార్టీ నాయకులు కలిముల్లా, నాగూర్‌ఖాన్, మల్లికార్జున రెడ్డి, ఓబులేసు, సరోజ, కాలనీవాసులు నరసింహులు, జంగాల పెద్దన్న, శిరీష, శ్రీనివాసులు, నందయ్య పాల్గొన్నారు.

## ఎస్‌డీపీఐ కన్వెన్షన్ కార్యక్రమం




కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న నాయకులు

**వెలుగోడు, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలోని ఎన్టీఆర్ షాదిఖానా నందు శ్రీశైలం నియోజకవర్గ ఎస్‌డీపీఐ పార్టీ మెంబర్స్ కన్వెన్షన్ కార్యక్రమాన్ని ప్రెసిడెంట్ హుసేన్ బాష అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ ప్రెసిడెంట్ హఫీజ్ అతావుల్లా ఖాన్, స్టేట్ జనరల్ సెక్రటరీ అబ్దుల్లా ఖాన్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ యూనుస్ అబ్దుల్లా బేగ్, స్టేట్ ట్రెజరర్ కాజుల్లాహు, నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ మహబూబ్ బాష, నంద్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ లింగం రాజులు పాల్గొని స్టేట్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ 2024 ఎలక్షన్‌లు దగ్గరున్నాయి పార్టీ కార్యకర్తలందరు కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఇంటింటికి తిరిగి పార్టీ గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తీసుకోవాల్సిన విధి విధానాలను కార్యకర్తలకు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజలకు తెలియజేయాలని ఆయన అన్నారు. ప్రతిఒక్కరు విద్యలో ప్రావీణ్యత సాధించి రాజకీయాలపై అవగాహన పెంపొందించుకొని కేంద్ర, రాష్ట్రాలలో సమర్థవంతమైన నాయకులను ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రత్యక్ష రాజకీయాలలో ఎస్‌డీపీఐ పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎస్‌డీపీఐ ఎదుగుతుందని తెలిపారు. ఎలక్షన్లు ఎపుడు వచ్చినా పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తమ బలమున్న ప్రతిచోటా ఎస్‌డీపీఐ తమ అభ్యర్థులను నిలబెడుతుందని ఆయన అన్నారు. ఓటు హక్కు వజ్రాయుధం లాంటి దని ప్రతిఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సమావేశంలో అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు, అసెంబ్లీ కమిటి సభ్యులు, మండల సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సే వైసీపీ లక్ష్యం

### – మండల వైసీపీ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపి సంజీవరెడ్డి

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర ప్రజల శ్రేయస్సే వైయస్ఆర్‌సీపి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని బండి ఆత్మకూరు మండలం వైయస్ఆర్‌సీపి నాయకులు తెలిపారు. గురువారం మండలంలోని నారాయణాపురం గ్రామంలో పల్లెకు పోదాం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు బేరెడ్డి చిన్న సంజీవరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజల పక్షపాతి అని, రైతు బాంధవుడని, రాష్ట్రంలోని ప్రజలందరు ఆర్థికంగా ఉండాలన్నదే తన ఆకాంక్షని తెలియజేశారు. మాజీ ఎంపిపి దేశు వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల ముందు హామీలిచ్చి నెరవేర్చిన ఘనత ఆయనకు మాత్రమే దక్కుతుందని తెలిపారు. మాట ఇస్తే మడమ తిప్పకుండా నెరవేర్చే నాయకుడని ఆయన తెలిపారు. మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయడం తప్పంటారా అని ప్రశ్నించారు. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు ఇస్తుంటే ప్రతిపక్షం వారు రాక్షస పాలన అనడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల బాగే జగనన్న లక్ష్యంగా పనిచేస్తుంటే ప్రతిపక్షం వారు విమర్శించడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ ముడిమెల పుల్లారెడ్డి, ఎంపీటిసి లక్ష్మిదేవి, మాజీ జడ్పిటిసి సభ్యులు చిన్న మద్దిలేటి, ఎందూరి లింగారెడ్డి, కోల భాస్కర్, సోమయాజులపల్లి చక్రపాణి, మాజీ ఎంపీటిసి భాస్కర్, ఎంఈడీఓ వాసుదేవ గుప్తా, ఈఓఆర్‌డి శ్రీనివాసులు, వెలుగు సిసి సువర్ణమ్మ, గ్రామ వైయస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూమి లేని నిరుపేదలకు జగనన్న భరోసా: ఎమ్మెల్యే



పట్టదారు పాస్‌పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** రైతుల అభివృద్ధి కోసం స్వర్గీయ ముఖ్య మంత్రి వైఎస్సార్ అడుగు జాడల్లో ఆయన కుమారుడు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి నడుస్తు న్నార ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. గురువారం తుగ్గలి జూనియర్ కళాశాలలో క్రిష్ణగిరి, వెల్దుర్తి, తుగ్గలి, మద్దికెర, పత్తికొండ మండలాలకు చెందిన నిరుపేదలు ప్రభుత్వ భూముల్లో వ్యవసాయం చేసుకునేందుకు పట్టాదారు పాస్‌పుస్తకాలను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమానికి ఈ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పత్తకొండ ప్రాంతంలో రైతుల అభివృద్ధి కోసం రూ.12 కోట్లతో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మరోసారి జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీని వాసరావు, ఆర్డీవో రామలక్ష్మి, తహసీల్దార్ రవి, విష్ణుప్రసాద్, నాగభూషణం, వైసీపీ నాయకులు తుగ్గలి మోహన్ రెడ్డి, తుగ్గలి, చంద్రశేఖర్‌రెడ్డి, అట్లా గోపాల్‌రెడ్డి, నగేష్‌యాదవ్, నాగభూషణ్ రెడ్డి, ఎర్రనాగప్ప, శభాష్‌పురం రాఘవరెడ్డి, గిరిగేట్ల విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచులు రవి, మనేంద్ర, ఎంపీటీసీ రాజు, డిప్యూటీ తహసీల్దార్ నిజాముద్దీన్, ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, వీఆర్వోలు పాల్గొన్నారు.

## ముగిసిన బహిరంగ వేలం పాటలు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండలంలోని కాల్వబుగ్గలో వెలసిన బుగ్గ రామేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం బహిరంగ వేలం పాటలు ముగిశాయి. బహిరంగ వేలంలో రూ.12,98,400లు వచ్చినట్లు ఆయన ఈవో డీఆర్‌కెవి.ప్రసాద్ తెలిపారు. గురువారం అంగళ్లు, టెంకాయలు, ఐస్‌క్రీమ్ పార్కింగ్ అమ్ముకునే హక్కును ఒక సంవత్సరానికి సంబంధించి కార్యనిర్వహణాధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ గుర్రాల చెన్నారెడ్డి పర్యవేక్షణలో బహిరంగ వేలం నిర్వహించారు. పోటాపోటీగా జరిగిన ఈ వేలం పాటల్లో టెంకా యలు అమ్ముకునే హక్కును రూ.3.50లక్షలకు దక్కించుకున్నారు. తాత్కలిక కళ్యాణమండపం రూ.1.60లోలు, టెంకాయ చిప్పలు రూ.12,800లు, చెప్పుల స్టాండ్ రూ.4,500లు, ఐస్‌క్రీమ్ అమ్ముకునే హక్కు రూ.65వేలు, సప్లయ్ సామాను రూ.4.45లక్షలకు దక్కించు కున్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఆలయానికి రూ.29,900లు ఆదాయం అధికంగా వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కళ్లేలక్ష్మినారాయణశర్మ, ఆలయ సిబ్బంది, పాటదారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపెన్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** కర్నూలు నియోజకవర్గ పరిధిలోని 2024 జనవరి 1 నాటికి 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఇందుకోసం ఈ నెల 2, 3వతేదీల్లో ఓటు నమోదుకు స్పెషల్ క్యాంపెన్ నిర్వహిస్తున్నట్లు నగర కమిషనర్ భార్గవతేజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు వారి పోలింగ్‌స్టేషన్‌లో తమ ఓటు ఉందో లేదో తనిఖీ చేసుకొని, లేని పక్షంలో సంబంధిత ఫారం ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్ నందు బూత్‌లెవల్ ఆఫీసర్లు రెండురోజులు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రణాళికాబద్ధంగా చదివినప్పుడే లక్ష్యం చేరుకుంటారు

### – జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి




మాట్లాడుతున్న జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఒక లక్ష్యాన్ని ఎంచుకొని సరైన ప్రణాళికబద్ధంగా చదివినప్పుడే విజయం చేకూరుతుందని కర్నూలు జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ పి.దీప్తి అన్నారు. గురువారం నగరంలోని ఉస్మానియా కళాశాలలో కెరియర్ గైడెన్స్, ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ పోటీ పరీక్షల్లో రాణించడానికి మేధస్సు ఒకటే పనికి రాదని, సందర్భానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడమే చాలా ముఖ్యమన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, అనటికల్ స్కిల్స్ వంటి వాటిపై శ్రద్ధ పెట్టి, ఏ పోటీ పరీక్షకు ఎలా సాధన చేయాలో అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులను చైతన్యపరిచారు. ఉస్మానియా కళాశాల కార్యదర్శి, కరస్పాం డెంట్ అజ్రాజావేద్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ప్రశ్నించడం నేర్చుకోవాలని, మహిళలు సాధికారత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్‌డెవలప్‌మెంట్ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, ఉస్మానియా కళాశాల మహిళా విభాగం స్పెషలాఫీసర్ కె.బిబినవాజ్, ప్లేస్‌మెంట్ అధికారులు కుమారి, తైయిబా, రుబీనా, తహసీన్, వివిధ శాఖల అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన మహారుద్రయజ్ఞం, హోమం



యజ్ఞ, హోమ పూజా కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని రాజరాజేశ్వరి(పశువుల దేవాలయం) నందు విశ్రాంత ఉపాధ్యాయుడు వివిఎస్.రామమూర్తి కుమారుడు వ్యాపారవేత్త ప్రశాంత్‌కుమార్‌ల సహాయ సహకారాలతో గురువారం మహారుద్రయజ్ఞం, హోమాలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు వంద మంది దంపతులు పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరమేశ్వరుడికి ప్రీతికరమైన రుద్రహోమం, యజ్ఞాలు చేపట్టడంతో భక్తులకు ఎంతో శుభం చేకూరిందన్నారు. వేద పండితుల సమక్షంలో ఘనంగా లక్ష్మిగణపతి హోమం, రుద్రహోమం, సుదర్శన హోమం, ఆదిత్యాధి నవగ్రహ హోమం, కాలభైరవ హోమం, మహాపూర్ణాహుతి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ యజ్ఞ, హోమాలలో పాల్గొన్న భక్తులు స్వామి వారి ఆశీస్సులు పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజలను మేల్కొల్పిన...

## కనకదాసు సంకీర్తనలు

### ★ వైభవంగా భక్త కనకదాసు జన్మదిన వేడుకలు



కనకదాసు విగ్రహం ఊరేగింపు దృశ్యం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** భగవంతుడు శ్రీ కృష్ణుడి భక్తునిగా ఎన్నో సంకీ ర్తనలు తన తంబూరతో వినిపించి ప్రజలను మేల్కోల్పిన మహనీయులు భక్త కనకదాసు అని తాశీల్దారు ఆంజినేయులు, ఆర్థో వైద్యనిపుణులు మల్లికార్జునలు పేర్కోన్నారు. గురువారం భక్తకనకదాసు జన్మదిన పురస్కరించుకుని మాదాసి.. మాదారి కురువలు ఆయన చిత్రపలాన్ని పురవీదుల్లో ఊరేగించారు. బారిగా బీరప్ప డోళ్ల శబ్దం.. గురువయ్యల విన్యాసాలు అబ్బుర పరిచాయి. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనకదాసు సంకీర్తనలు ప్రజలల్లో ఎంతో భక్తిబావనను అందించాయన్నారు.. ప్రజల్లో ఉన్న అస్పృశ్మతను తొలగించారన్నారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు హంపయ్య ఉరుకుంద, వెంకట్రాముడు, మద్దిలేటి, సత్యనారాయణ, బీరప్ప, గోపాల్, కృష్ణ, రంగప్ప, మెకానిక్ బీరప్ప, నాగేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గోన్నారు.

## శాశ్వత పనులతోనే... సుస్థిర అభివృద్ధి

### వైకాపా నాయకులు



గ్రామ సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న వైకాపా నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సర కాలంలోనే శాశ్వత పనులతో సుస్థిరమైన అభివృద్ధి సాధ్యపడిందని జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, వైకాపా మండల అధ్యక్షులు బోరా మల్లికార్జునరెడ్డి, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని పి.ఆర్.పల్లె గ్రామంలో ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాలనుసారం మా నమ్మకం నువ్వే జగన్, ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మహేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన, అర్హులు లబ్దిపొందిన పథకాలకు సంబందించిన సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ వైకాపా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి, గ్రామంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ నేరేడుచర్ల చంద్రశేఖర్‌రెడ్డి, ప్రముఖ న్యాయవాది ఎం.నాగభూషణం రెడ్డి, గ్రామ వైకాపా నాయకులు నరసింహరెడ్డి, రాజారెడ్డి, అల్లిమారెడ్డి, ప్రేమ్‌సాగర్‌రెడ్డి, కన్వీనర్లు ప్రభాకర్‌రెడ్డి, వెంకటేష్, రామాంజినేయులు, గృహసారధులు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా భక్త కనకదాసు

## జయంతి వేడుకలు



భక్త కనకదాసు జయంతి ఊరేగింపులో శశికళ క్రిష్ణమోహన్

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలంలోని భక్త కనకదాసు 356వ జయంతి వేడుకలు గురవారం ఘనంగా జరిగాయి. మాదారి మాదాసి కురువ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు గ్రామీణా ప్రాంతాలల్లో వేడుకలను అత్యతంగా వైభవంగా నిర్వహించారు.భక్త కనకదాసు చిత్రపటాన్ని బీరప్ప డొళ్ళు, మహిళల కళసలతో గ్రామ వీధుల్లో ఊరేగింపు చేశారు. కర్నాటక బళ్ళారి పట్టణ మాజీ డిప్యూటీ మేయర్ శశికళ, క్రిష్ణమోహన్, చిప్పగిరి జెడ్పిటీసి విరుపాక్షి హజరైయ్యారు. పెద్దహ్యాట, బిజీహళ్లి, కోగిలతోట, ఎల్లార్తి మండల పరిషత్ కార్యాలయంలో జయంతి కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడిఓ సుహాసినమ్మ, ఈఒపిఆర్డీ చంద్రమౌళీశ్వర గౌడ్, కురువ సంఘం నాయకులు గిరి, మల్లయ్య, పంపన్న, శేశప్ప, గర్జప్ప, మంజునాథగౌడ్, గాదిలింగ కురువ సంఘం నాయకులు, కార్యాకర్తలు పాల్గొన్నారు. ఆదేవిధంగా విరుపాపురం గ్రామంలో కూడా భక్త కనకదాసు జయంతి కార్యాక్రమాన్ని నిర్వహిం చారు. కురువ సంఘం నాయకులు పరసల ఉమేశ్, రంగణ్ణ తదితరులు కనకదాసు చిత్రపటానికి పూలమాళలు వేసి నివాళులు అర్పించారు.

టీడీపీ కార్యాలయంలో

## ఘనంగా భక్తకనకదాసు జయంతి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** నగరంలోని టీడీపీ కార్యాలయంలో గురువారం శ్రీ భక్త కనకదాసు జయంతిని ఘనంగా నిర్వహించారు. కర్నూలు టీడీపీ అధ్యక్షుడు బీటీనాయుడు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి బత్తిన వెంకటరాముడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ అధికార ప్రతినిధి పరమేష్ కనకదాసు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ కనకదాసు రచనలు అందరికీ ఆదర్శమన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నందమూరి తారకరామారావు కురువ సామాజిక వర్గం కోసం ఎంతో పాటుపడ్డారన్నారు. చంద్రబాబు నాయుడు కూడా వారికి ఎంతో ప్రాధాన్యత కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నరసింహులు, దేవేంద్రప్ప, ఎల్లప్ప, నాగరాజు, వెంకట రాముడు, శివయ్య, మురళీమోహన్, మహానంది, సత్రం రామక్రిష్ణు డు, తిరుపాల్‌బాబు, రాంపుల్లయ్యయాదవ్, గోపినాథ్ పాల్గొన్నారు.

## 99 శాతం పథకాలు అమలు చేసిన ఘనత సిఎం జగన్‌దే

### ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్ :** 2019 సార్వత్రిక ఎన్నికలలో ఎవ్వరూ కూడా ఊహించని విధంగా దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా ఎవ్వరు సాధించలేని విధంగా 151 సీట్లు సాధించి, చరిత్ర సృష్టించిన ఒకేఒక్కడు మన ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని, ఆనాడు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారమే నేడు గడిచిన నాలుగున్నర సంవత్సర కాలంలో ఇచ్చిన హామీలను 99శాతం పూర్తి చేసిన ఘనత కూడా ఒక్క సిఎం జగన్‌కే దక్కుతుందని ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. పల్లెకు పోదాం, మా నమ్మకం నువ్వే జగనన్న, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని మండల పరిధిలోని కోట్రాయి గ్రామం నందు ఎంపిడిఓ శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ తేజోమనిల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపి మీట్ కార్పోరేషన్ చైర్మన్ ఎం.శ్రీరాములు, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, మండల వైకాపా అధ్యక్షులు టి.రామచంద్రుడు, సింగిల్ విండో చైర్మన్ తిరునాంపల్లె తిరుమలరెడ్డిలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ వైకాపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన, అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం కోట్రాయి గ్రామంలో సుమారు రూ.19కోట్ల నిధులతో చేపట్టిన అభి వృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి జయరామ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సతీష్, ఏపిఓ షకూర్, ఎంపిటిసి చిన్ననారాయణ, గ్రామ వైకాపా నాయకులు గిడ్డారెడ్డి, వెంకటరామిరెడ్డి, రామ్మూర్తి, ఆదినారాయణరెడ్డి, రంగనాథ రెడ్డి, తిమ్మయ్య, శ్రీరాములు, కేశవులు, అచ్చన్న, సురేష్, కొత్తకోట సుధాకర్‌రెడ్డి, గృహసారధులు, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్య



# జంక్ ఫుడ్స్ వద్దు..ఆరోగ్యకర ఆహారాలే ముద్దు

**శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్**

**శ్రీ సంకల్ప్ పాఠశాల లో హెల్త్ ఎంపోరియం కార్యక్రమం**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని సంజీవనగర్‌లో ఉన్న శ్రీ సంకల్ప్ పాఠశాలలో మంగళవారం హెల్త్ ఎంపోరియం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్‌సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ జంక్ ఫుడ్ తినడం వలన కలిగే అనర్థాలు గురించి వివరించారు. జంక్ ఫుడ్ అనేది ప్రస్తుత కాలంలో పిల్లల్లోనే కాక పెద్దలలో కూడా తీవ్ర అనారోగ్య సమస్యలకు గురి చేస్తుందన్నారు. తక్కువ పోషకాలు ఉండి ఆరోగ్యానికి హాని కలిగించే ఆహారాన్ని 'జంక్ ఫుడ్'గావివరించారు. ఇలాంటి పదార్థాలు తినడం వలన చిన్నారులలో ఆస్తమా, ఎగ్జిమా వంటి రోగాలతో పాటు వారిలో రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది అన్నారు. అంతేగాక స్థూల కాయం, మధుమేహం వంటి వ్యాధుల బారినపడే అవకాశాలున్నాయన్నారు. బహిరంగ ప్రదేశాల్లో లభించే వివిధ రకాల తినుబండారాలను తీసుకోవడంలో తగినంత జాగ్రత్త వహించాలన్నారు. అలాంటి అనారోగ్యాన్ని కలిగించే ఆహార పదార్థాలను తినడానికి బదులుగా ఆరోగ్యకరమైన తాజా కూరగాయలు, వివిధ రకాల పండ్లు, పండ్ల రసాలను తీసుకోవడం ద్వారా శరీరానికి తగినంత ప్రోటీన్లు లభించి ఆరోగ్య వంతులుగా తయారవుతారన్నారు . అలాగే చక్కెర శాతం తక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవటం మంచిదన్నారు. పిల్లల్లో కూడా జ్ఞాపకశక్తి, ఎదుగుదల కూడా జంక్ ఫుడ్ వలన తగ్గిపోయే అవకాశాలున్నాయన్నారు. కాబట్టి ఇలాంటి జంక్ ఫుడ్స్ కు దూరంగా ఉంటూ శరీరానికి పౌష్టికమైన శక్తిని అందించే పదార్థాలను తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల నందు విద్యార్థులు జంక్ ఫుడ్ నిషేధం గురించి, ఆరోగ్యకరమైన పదార్థాలను సేవించడం గురించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# ఘనంగా మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ జన్మదిన వేడుకలు

**మున్సిపల్ కార్మికులకు అన్నదానం**

**పలు సేవా కార్యక్రమాలు**



**కేక్ కట్ చేసి తినిపిస్తున్న దృశ్యం**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు మున్సిపల్ వైస్ చైర్మన్, వైసీపీ పట్టణ అధ్యక్షుడు డి.నజీర్ అహమ్మద్ జన్మదిన వేడుకలుగురువారంఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లోని చైర్మన్ డాక్టర్ రఘులతో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొని ఆయన చేతులు మీదుగా కేక్ కట్ చేయించి తినిపించారు. అనంతరం మున్సిపల్ ఓపెన్ థియేటర్‌లో పారిశుద్ధ్య కార్మికులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో నజీర్ అహ్మద్ పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా మున్సిపల్ కార్మికులు కేక్ కట్ చేయించారు. ఈ మేరకు కార్మికులకు అందరికీఆయనకు ఘనంగా పూల మాలలు వేసి సత్కరించారు. అలాగే కార్మికులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే స్థానిక 11వ వార్డులో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వరంలో ఏర్పాటుచేసిన జన్మదినోత్సవ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేయించారు. ఈ మేరకు నజీర్ అహ్మద్ అభిమానులు పెద్ద ఎత్తున పూలమాలలు వేసి, శాలువలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాత్రిఆదోని రోడ్డులోని ఉన్న విశాల గార్డెన్ లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వైసిపి నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, అభిమానులు, వ్యాపారస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని నజీర్ అహ్మద్ చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిన్న వయసులోని మున్సిపల్ వైస్ చైర్మన్ కావడం, ఆపదలో ఉన్నవారికి ఆదుకోవడం, అన్నా అని పిలిస్తే సాయం చేసే గుణం డి. నజీర్ అహమ్మద్ కే దక్కిందన్నారు. తన ప్రజాసేవ జీవితంలో అందరికీ సమన్యాయం చేస్తూ ముందుకు పోత్తుతున్నరని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. రాజకీయంగా ఆయన ఉన్నత స్థానంలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం



**వైకాపా జెండాను ఆవిష్కరిస్తున్న గ్రామ నాయకులు**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమని, గడిచిన నాలుగున్నర సంవత్సర కాలంలోనే తాను ఇచ్చిన హామీలతోపాటు, ఇవ్వని హామీలను సైతం 95శాతం పూర్తి చేశారని కలుగొట్ల గ్రామ వైకాపా నాయకులు సి.జనార్ధన్‌రెడ్డి, సీతారాంరెడ్డిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని కలుగొట్ల గ్రామం నందు మా నమ్మకం నువ్వే జగనన్న, ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ఆదేశాలనుసారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన కూడలి నందు వైయస్‌ఆర్ పార్టీ జెండాను గ్రామ ప్రజల సమక్షంలో వైకాపా నాయకులు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి సాధించిన, అమలు చేసిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. కావున రాబోయే 2024 ఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా, కంగాటి శ్రీదేవమ్మను ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి ప్రజలు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామ వైకాపా నాయకులు రామాంజినేయులు, వెంకటేశ్వర్లు, జమీర్, విష్ణు, సురేష్, ఆర్.మద్దిలేటి, గృహసారథులు, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలను అందేలా చూడాలి..సర్పంచ్

**– చూడిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరణ**

**కౌతాళం, మేజర్‌న్యూస్:** అర్హులైన ప్రతిఒక్కరూ సంక్షేమ పథకాలను పొందేలా చూడాలని సర్పంచ్ లక్ష్మి అన్నారు. ఈ మేరకు మండలంలోని చూడి గ్రామ సచివాలయ పరిధిలో గురువారం సంక్షేమ పథకాల బోర్డును సర్పంచ్ కె.లక్ష్మి, ఎంపీడీఓ సుబ్బరాజు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలన్నీ డిస్‌ప్లే బోర్డులో ఉంటాయన్నారు. వాటి గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. అర్హులైన ప్రతిఒక్కరూ సంక్షేమ పథకాలను పొందేలా అధికారులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు ఉప్పలప్ప, మాజీ సర్పంచ్ ఉచ్చప్ప, రమేష్, బసవరాజగౌడ్, విరుపాక్షగౌడ్, లింగన్న, హంపయ్య, గోవిందు, కోరి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి మంజునాథ్, ఎంఎల్‌వో ఉలిగయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



**సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న వైసీపీ నాయకులు, అధికారులు**

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి



**ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్** : మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక అభివృద్ధి చెందాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు పేర్కొన్నారు. పట్టణంలోని గురువారం మున్సిపాలిటీ సమీపాన ఏర్పాటు చేసిన మెప్మా బజారును ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని, మహిళల్లో ఎంతో సృజనాత్మకత ఉంటుందన్నారు. మహిళలు ఏ రంగంలోనైనా కష్టపడి పనిచేసి పైకి వచ్చే సత్తా ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం మెప్మా బజారులో ఏర్పాటుచేసిన వస్తువులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, మెప్మా సిబ్బంది జయవర్ధన్, సీవోలు పుష్ప, సువర్ణ, లలిత, కరుణమ్మ, ఆర్పీలు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి జగనన్న ధ్యేయం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్దే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయం అని జిల్లా జెసిఎస్ అధ్యక్షుడు షేక్ బాబూలాల్, ఆ పార్టీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డిలు తెలిపారు. గురువారం చాగలమర్రి మండలం నేలంపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ పున్న తోట ప్రతాపరెడ్డి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా



వివిధ సంక్షేమ పథకాల ద్వారా 13 కోట్ల 47 లక్షల 88 వేల 951 రూపాయలు అందినట్లు బాబూలాల్ కుమార్ రెడ్డిలో తెలిపారు. దీనికి సంబంధించిన జాబితాను విడుదల చేసి వైయస్సార్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లా డుతూ గ్రామ గ్రామాన ఈ విధంగా వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్న జగనన్నకే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేసిందా అని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ మహబూబ్ దౌలా , కేశికినాది ఏఈ రమేష్, పంచాయితీ కార్యదర్శి సబియా బేగం, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, తోడేళ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య,మండల జెసిఎస్ కన్వీనర్ వెంకటరామిరెడ్డి, ఒంటెద్దు వెంకటేశ్వరరెడ్డి,భాష,భాస్కర్,తోపులనరసింహులు,మహబూబ్ వలి, అబ్దుల్లా, నాగేశ్వరరావు, పడవల పెద్ద రాముడు, మండల ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

**వైసీపీ మండల అధ్యక్షుడు రామలింగేశ్వర్ రెడ్డి**



**పాములపాడు, మేజర్ న్యూస్ :** ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ మండల అధ్యక్షులు రామలింగేశ్వర రెడ్డి సచివాలయ కన్వీనర్లు ఇన్చార్జి టిఎన్ఆర్ నాగరాజు అన్నారు గురువారం జూటూరు గ్రామంలో పల్లెకు పోదాం జగనే రాష్ట్రానికి ఎందుకు కావాలి అనే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న వాలంటరీ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలని సంకల్పంతో ఉన్నారని అన్నారు. అంతకుముందు ప్రభుత్వ పథకాల డిస్ప్లే బోర్డులు వైసిపి మండల అధ్యక్షుడు రామలింగేశ్వర్ రెడ్డి సర్పంచ్ నాయిని సావిత్రమ్మ లు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి శ్రీనివాసులునాయుడు, మద్దూరు సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి మిట్ట కందల సర్పంచ్ చింతల నారాయణ తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాద్ వైస్ ఎంపీపీ కొండ వరలక్ష్మి సొసైటీ డైరెక్టర్ గోపాల్, వైసిపి నాయకులు చౌడయ్య మధుసూదన్ రావు జబ్బర్ మహానంది రెడ్డి ఉపేంద్ర చరణ్ వెంకటేశ్వర్ రెడ్డి దర్గయ్య శంకర్ గౌడ్ ఎలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల నుండి రాష్ట్రం గట్టెక్కాలంటే చంద్రబాబు సిఎం కావాలి



**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలు గడిచిన నాలుగున్నర సంవత్సర కాలంలో అధిక ధరలతో ప్రజలు, ఎటువంటి ఉపాధి అవకాశాలు లేక యువకులు అనేక కష్టాలు పడుతున్నారని, ఇన్ని కష్టాల నుండి రాష్ట్రం గట్టెక్కాలంటే ఎంతో అనుభవ జ్ఞులైన నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా కావాలని మండల టిడిపి నాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి, వీరభద్రుడులు అన్నారు. పత్తికొండ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ కేఈ.శ్యాంబాబు ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని 15వ వార్డు నందు మండల టిడిపి అధ్యక్షులు టి.బలరాంగౌడ్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారంటీకార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి నాయకులు ఎం.బజారు, చిన్నగోపాల్‌గౌడ్, రాంబాబు, సూరి, మోష, రాఘవేంద్రగౌడ్, కార్యకర్తలు, యూనిట్ ఇంచార్జ్‌లు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## 'ఆడుదాం ఆంధ్ర' క్రీడల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం



**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైనట్లు ఎంపీడీవో మహబూబ్ ఖాన్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని సచివాలయంలలో రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ, మండల,నియోజకవర్గ,జిల్లా, రాష్ట్ర స్థాయిలలో డిసెంబర్ 15 నుండి ఫిబ్రవరి మూడో తేదీ వరకు క్రికెట్, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ వంటి క్రీడా పోటీలు జరుగుతాయి అన్నారు. 15 సంవత్సరాల నిండిన వారు తమ ఆధార్ తీసుకెళ్లి దగ్గర్లో ఉన్న సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. లేనిపక్షంలో 1902కు కాల్ చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఇంఛార్జీ ఎంపిడిఓగా ఎస్.రామస్వామి నియామకం

**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :**



క్రిష్ణగిరి ఇంఛార్జీ ఎంపిడిఓగా ఆ కార్యాలయంలో పని చేస్తున్న పరిపాలన అధికారి ఎస్.రామస్వామిని జిల్లా అధికారులు నియమించారు.ఇక్కడ పని చేస్తున్న ఎంపిడిఓ కె.విశ్వమోహన్ సెలవులో ఉన్నందున క్రిష్ణగిరి మండల పరిషత్ కార్యాలయంలో సూపరిటెండెంట్‌గా పని చేస్తున్న ఎస్.రామస్వామిని నియమించారు.అనంతరం ఆయన ఇంఛార్జీ ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించి విధుల్లో నిమగ్నమైయ్యారు.

## 3వ తేది కురువ సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజన మహోత్సవం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఈ నెల 3వ తేది ఆదివారం కురువ సంఘం అధ్వర్యం లో కార్తీక మాస వనభోజన మహోత్సవాలనుప్రథమ నంది దేవస్థానములో నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షులు కైప విజయకిరణ్ తెలిపారు.ఈ సందర్బంగా గౌరవాధ్యక్షులుశ్రీరాములుమాట్లాడుతూ బీరప్పస్వామికి, ఉసిరి చెట్టుకు పూజ కార్యక్రమంతో ప్రారంభమై వేడుకలు వనభోజనాలతో ముగిస్తాయనితెలిపారు. కురువ వయోవృద్ధులకు సన్మానం నిర్వహిస్తు న్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. నంద్యాల పట్టణం లోని కురుబ సంఘం కుటుంబ సభ్యు లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పదవి విరమణ ఉద్యోగులకు సన్మానం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గైనిక్ హెచ్ఓడీ డాక్టర్ వెంకటరమణ, మైక్రో బయాలజీ ప్రొఫెసర్ జాహ్నవి పదవీ విరమణ పొందారు. ఈ మేరకు గురువారం వారిని వైద్యకళాశాల న్యూ లెక్చరర్ గ్యాలరీ లో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరంగారెడ్డి వెంకటరమణ, జాహ్నవి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం వారిని పూలమాలలు, శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ కళావాల ప్రిన్సిపాల్ సుధాకర్, వైస్‌ప్రిన్సిపాల్ హరిచరణ్, రేణుక, సాయిసుధీర్, డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ హేమనళిని, హెచ్ఓడీలు శ్రీరాములు, రామక్రిష్ణనాయక్, పృధ్వీ, వెంకటేష్, వెంకటరమణ, కిరణ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జీజీహెచ్ సూపరింటెండెంట్ వెంకటరంగారెడ్డి

## హెచ్ .కైరవాడిలో తాలుకా స్థాయి క్రికెట్ పోటీలు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో దుర్గా భవాని, గోమాత ఆరాధనోత్సవాల సందర్భంగా ఈనెల 2వ తేది నుంచి తాలుక స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రాజేష్ బాలు తెలిపారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.12,000, రెండవ బహుమతిగా రూ.6,000 అం దజేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గత క్రీడాకారులు శుక్రవారం లోపు ప్రవేశరుసుము రూ.500 చెల్లించి తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ పోటీలు 2వ తేదీ నుంచి 9వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 8978846544, 7989562296 లను సంప్రదించాలని కోరారు.

## ఆళ్లగడ్డలో గురజాడ వర్ధంతి



**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :** స్థానిక గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారి అరుణకుమారి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ సాహితీ సేవాసంస్థ ఆధ్వర్యంలో గురజాడ వర్ధంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా గురజాడ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆర్గనైజర్ కన్నయ్య మాట్లాడుతూ గురజాడ నవయుగ వైతాళికుడు,సామాజిక నాటకం కన్యాశుల్కం ద్వారా ప్రజలలో చైతన్యాన్ని కలిగిం చారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాబాఫకృద్దీన్, దేవేంద్రనాథరెడ్డి, ప్రవీణ్ కుమార్, రామాంజ నేయులు, పీరా పాల్గొన్నారు.

# వైడబ్ల్యుసిఎస్ మైదానంపై వాగ్వివాదం..!

**-క్రీడా మైదానంపై హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలి..**
**-చేనేతల పట్ల మీ వైఖరి ఏంటి - వైస్ చైర్మన్**
**- వాగ్వివాదం జరుగుతుండగా సమావేశం ముగించిన చైర్మన్**
**- ప్రతిపక్ష గొంతు నొక్కుతున్నారని బైఠాయించిన టీడీపీ సభ్యులు**


కౌన్సిల్ లో మాట్లాడుతున్న టీడీపీ కౌన్సిలర్లు


మాట్లాడుతున్న వైస్ చైర్మన్ నజీర్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పద్మశ్రీ మాచాని సోమప్ప ఎంతో ముందు చూపుతో ఏర్పాటు చేసిన వైడబ్ల్యూసీయస్ క్రీడా మైదానం విషయంలో మున్సిపల్ అధికారులు హైకోర్టుఉత్తర్వులుఅమలు చేయాలని టీడీపీ ఫ్లోర్ లీడర్ దయాసాగర్ డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఛైర్మన్ డాక్టర్ కెయస్ రఘు అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ అజెండాలోని అంశాలు, టేబుల్ అజెండాలోని అంశాలు ఆమోదించినట్లు తెలిపారు.సభ కూడా ఆమోదం తెలిపింది.అనంతరం టీడీపీ ఫ్లోర్ లీడర్ 21వార్డు కౌన్సిలర్ దయాసాగర్ మాట్లాడుతూ క్రీడా మైదానం షెడ్ల ఏర్పాటు విషయంలోకోర్టుఉత్తర్వులు అమలు చేయాలని, మూడు నెలల్లో తాత్కాలిక షెడ్లు తొలగించాలని సూచించినట్లు తెలిపారు. ఇంతలో వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ కలుగజేసుకుని చేనేత సహకార సొసైటీకిఆర్థిక చేయూత అందించేందుకు షెడ్లు ఏర్పాటు చేశారని దీని వల్ల క్రీడలకు, వాకింగ్ కు ఎలాంటి ఇబ్బందులు లేవని ఎందుకు పదే పదే దాని ప్రస్తావన తెస్తున్నారు, ఇంతకు చేనేతలకు పట్ల టీడీపీ వైఖరి తెలియజేయాలన్నారు. వాగ్వివాదం కొనసాగుతుండగానే సమావేశం ముగించినట్లు ఛైర్మన్ బెల్ మోగించారు. అందుకు నిరసనగా టీడీపీకౌన్సిలర్లు దయాసాగర్, రామదాస్ గౌడులు భైఠాయించారు. అంతకు ముందు వైస్ చైర్మన్ మాట్లాడుతూ కొంత మంది ఇళ్లలో కూర్చుని పని గట్టుకొని సమాచార చట్టం అడ్డం పెట్టుకుని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డిని ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. ఈయన పట్టణాన్ని అభివృద్ధి దిశలో తీసుకపోతున్నారని కితాబునిచ్చారు. అనంతరం టీడీపీ సభ్యులు పోడియం ముందు బైఠాయించి తమను మాట్లాడకుండా గొంతు నొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల గురించి కౌన్సిల్లో మాట్లాడేందుకు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. లేవనెత్తిన సమస్యలపైమున్సిపల్ కమిషనర్‌సరైన సమాధానం చెప్పడం లేదన్నారు.జిప్లస్ త్రీగృహాలు ఇవ్వడం లేదని, అండర్ గ్రౌండ్ పనులు పూర్తి కావడం లేదని, శివన్న నగర్ ప్రాంతంలో స్థలాన్ని ఖాబ్జాలు వంటి సమస్యల గురించి మాట్లాడనివ్వకుండాచేశారని మండిపడ్డారు. మేనేజర్ వరప్రసాద్, డీఈఈ నీరజ, ఏఈ శరత్‌చంద్ర,టిపివోగోపాలకృష్ణ,ఆర్వోబేబి, శానిటరీఇన్స్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

# రాక్షస పాలన ఎవరిదో ప్రజలకు తెలుసు

**రాష్ట్ర జలమండలి ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి**


మాట్లాడుతున్న రాష్ట్ర జలవనురుల సలహా మండలి సభ్యులు గంగుల ప్రభాకర్ రెడ్డి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** రాక్షస పాలన ఎవరిదో రాష్ట్ర ప్రజానీకానికిబాగా తెలుసుననిరాష్ట్ర జలమండలిప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం చాగలమర్రి మండలం శెట్టి వీడు గ్రామంలో వైసీపీ నాయకుడు పెనుగొండ రామనారాయణరెడ్డి, వైద్య పరీక్షల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన పదిలక్షల రూపాయల విలువగల చెక్కును అతని భార్య పెనుగొండ రాధికకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూరాష్ట్రంలో రాక్షస పాలన ఉందని ఆరోపించడానికి తీవ్రంగా ఖండించారు. గత తెలుగుదేశం పాలనలో రాక్షసులుగా, దౌర్జన్యకారులుగా ఎవరు వ్యవహరించారో ప్రజానీకానికి తెలుసునని ఆయన అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత ఉందని కేవలం తెలుగుదేశం నాయకులే విమర్శిస్తున్నారన్నారు. కానీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వివిధ సంక్షేమ పథకాల ద్వారా పార్టీలకు వర్గాలకు కుల మతాలకు అతీతంగా అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. దీంతో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని ఆయన తెలిపారు. ప్రజల్లో తమ ప్రభుత్వం పట్లా ఎలాంటి అసంతృప్తి గాని వ్యతిరేకత గాని లేదన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు దిమ్మతిరిగే విధంగా మరోసారి తీర్పు ఇస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో ఓటు హక్కు వినియోగించుకున్న తెలుగుదేశం అని ప్రశ్నించారు. ఇలాంటి నాయకులు ప్రజల మధ్యకు వెళ్లి ఓటుఎలా అడుగుతారని ఆయన ప్రశ్నించారు.

**అభివృద్ధికి ఆదర్శం ఆళ్లగడ్డ :** వైయస్సార్ కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఆళ్లగడ్డ అభివృద్ధికి ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర జలమండలి ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి కొనియాడారు. ఇందుకు నిదర్శనంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వసువల్ పద్ధతిలో 138.59 కోట్లతో 220/33. 130 కెవి సబ్ స్టేషన్ను ప్రారంభించారన్నారు. ఇది చాగలమరి మండలంతో పాటు ఆళ్లగడ్డ నియోజకవర్గం తలమానికమన్నారు. అలాగే చాకరాజ వేముల నుండి గోవిందన్న మెట్టకు తారు రోడ్డు నిర్మాణం కోసం 2 కోట్ల రూపాయలతో ఈనెల 24నే ప్రభుత్వం టెండర్ వేయడం జరిగిందన్నారు. ఇసుక పల్లి నుండి ఆర్ పాంపల్లి వరకు4.5కోట్లతో, చాగలమరి మండలంలోని పెద్ద బొదనం వరకు 3.39 కోట్లతో, సర్వాయిపల్లె నుండి చిన్న కందుకూరు మీదుగా హైవేకు 4.5 కోట్లతో థర్డ్ రోడ్డు వేయడం జరిగిందన్నారు. ఇంతటి అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. అలాగే అలాగే రైతుల కోసం డిసెంబర్ 15 వరకు కేసీ కెనాల్కు నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెసిఎస్ అధ్యక్షుడు షేక్ బాబులాల్, వైసీపీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నల్లమల లక్ష్మీదేవి , మండల జెసిఎస్ కన్వీనర్ వెంకటరామిరెడ్డి , జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, బోర్వెల్ కాంట్రాక్టర్ వెంకటరమణ, తోడేడ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య, కేసీ కెనాల్ ఏఈ రమేష్ ,వైసిపి నాయకులు మహబూబ్ బాషా, చిన్న ఓబులేసు , పెద్ద రాముడు, మహబూబ్ వలి డీలర్ నరసింహ , తోపుల రమణ, రఘురామయ్య, ముల్లా ఇబ్రహీం, మండల ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ పాల్గొన్నారు.

## యాదవ కార్తీక వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

**శెట్టిమాన్ మధుయాదవ్**

**మిడుతూరు,మేజర్ న్యూస్:** నందికొట్కూరుపట్టణంలోనిబ్రహ్మంగారి మఠం దేవాలయం దగ్గర డిసెంబర్ 3 వ తేదీన ఆదివారంయాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ కార్తీక వనభోజనం మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు యాదవ సంఘం నేతలు శెట్టి మాన్ మధు యాదవ్,జాల రామ్మోహన్ యాద సురేష్ యాదవ్ తెలిపారు. ఈసందర్భంగాగురువారంసాయంత్రం మిడుతూరు ఎస్సై ఎం.జగన్ మోహన్‌ను కలిసి కార్తీక వనభోజన కార్యక్రమానికి ఎస్సై ని ఆహ్వానించారు. అనంతరం బిజినవేముల సర్పంచ్ రవి యాదవును కలిసి కార్తిక వన భోజన మహోత్సవానికి హాజరు కావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారుమూడవ తేదీన ఉదయం 9 గంటలకు బైక్ ర్యాలీ,10 గంటలకు ఉసిరి చెట్ల కింద శివ పార్వతుల పూజా కార్యక్రమం, తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలు అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తారు మధ్యాహ్నం ఒంటి గంటకు వనభోజన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. ఈ వనభోజన కార్యక్రమంలో యాదవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యాదవలు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిడుతూరు వి.జయరాం యాదవ్, రుద్రవరం జాల సురేష్ యాదవ్, తుడిచెర్ల గ్రామం యాదవ సంఘం నాయకులు కడియం సంపత్ కుమార్ యాదవ్,మేకల రవికుమార్ యాదవ్, కేతమ్ విజ్జి యాదవ్ తదితర యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.



సూర్య

శుక్రవారం | 01 డిసెంబర్ 2023

# సీఎం జగన్‌కు ఘనస్వాగతం


సీఎంకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ సృజన

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** అవుకు ప్రాజెక్టు రెండో టన్నెల్ జాతికి అంకితం, గోరుకల్లు రిజర్వాయర్ నుంచి అవుకు రిజర్వాయర్‌కు 20వేల క్యూసెక్కుల నీటిని నంద్యాల జిల్లా మెట్టుపల్లి వద్ద విడుదల చేస్తున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఓర్వకల్లు ఎయిర్‌పోర్టుకు గురువారం ఉదయం 11.45గంటలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టులో సీఎంకు ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. కర్నూలు ఎంపీ సంజీవకుమార్, జిల్లా కలెక్టర్ జి.సృజన, కర్నూలు రేంజ్ డీఐజీ సెంథిల్‌కుమార్, ఎస్పీ జి.కృష్ణకాంత్, జేసీ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, హఫీజ్‌ఖాన్, సుధాకర్, శిల్పా చక్రపాణిరెడ్డి, తోగూరు ఆర్థర్, కంగాటి శ్రీదేవి, నగర మేయర్ బి.వై.రామయ్య, కుడా చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీ బుట్టా రేణుక, ఎయిర్ పోర్టు డైరెక్టర్ విద్యాసాగర్, ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో హరిప్రసాద్, మండల తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి ఉన్నారు. అనంతరం ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 12గంటలకు నంద్యాల జిల్లాకు బయలుదేరి వెళ్లారు.


సీఎంకు స్వాగతం పలుకుతున్న రాంభూపాల్‌రెడ్డి

# విద్యార్థులను మేటీ క్రీడాకారులుగా పీఈటీలు తీర్చిద్దిదాలి: డీఈవో

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ రంగ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను మేటీ క్రీడాకారులుగా వ్యాయామ ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి.రంగారెడ్డి అన్నారు. గురువారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కర్నూలు ఔట్‌డోర్ స్టేడియంలో వ్యాయామ ఉపాధ్యాయులకు స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమీక్ష సమావేశాలను నిర్వహంచారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి పీఈటీలు నిరంతరం కృషి చేసి పోటీల విజయవంతానికి పాటుపడాలన్నారు. రాష్ట్ర విద్యాశాఖ క్యాలెండర్ అనుసరించి ప్రతి విద్యార్థి క్రీడల్లో చైతన్యం చేసేలా వ్యాయామ ఉపాధ్యాయులు చైతన్యపరచాలన్నారు. జిల్లా క్రీడా శాఖ ప్రధాన శిక్షకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి వ్యాయామ ఉపాధ్యాయుల సహకారం ఎంతో అవసరమన్నారు. క్షేత్రస్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయుల క్రీడా



మాట్లాడుతున్న డీఈవో రంగారెడ్డి

నియమ నిబంధనలపై ప్రతి ఒక్కరికి వాలంటీర్ల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జోసెఫ్ లక్ష్మయ్య, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, పాల్, సుధాకర్ పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా అందరికీ సంక్షేమ ఫలాలు

## – కర్నూలు జిల్లా జేసీఎస్ కో–ఆర్డినేటర్ తెర్నేకల్లు సురేంద్రరెడ్డి


జెండావిష్కరిస్తున్న తెర్నేకల్లు సురేంద్రరెడ్డి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** వైసీపీ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తుందని కర్నూలు జిల్లా జేసీఎస్ కో–ఆర్డినేటర్ తెర్నేకల్లు సురేంద్రరెడ్డి అన్నారు. గురువారం నగరంలోని 43వార్డు ఇందిరాగాంధీనగర్‌లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం వార్డు కార్పొరేటర్ మునెమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెర్నేకల్లు సురేంద్రరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మళ్లీ 2024లో వైఎస్.జగన్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం వైసీపీ జెండావిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర సేవాదళ్ ప్రెసిడెంట్ మల్లికార్జున, వైసీపీ సీనియర్ నాయకులు తిరుమలేశ్వరరెడ్డి, సచివాలయం కన్వీనర్లు సంజమ్మ, వాహిద, ఫరూక్, యూత్ లీగల్ తెలుగు పవన్, సతీష్‌నాయక్, గృహసారధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనాథలను అందరూ ఆదుకోవాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** సమాజంలోని అనాథలను ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని నారాయణ పాఠశాల ఏజీఎం రమేష్‌కుమార్ అన్నారు. గురువారం నగరంలోని మరియడాన్ అనాథ ఆశ్రమాన్ని మాధవనగర్‌లోని నారాయణ పాఠశాల ఈ కిడ్స్ విభాగం విద్యార్థులు సందర్శించారు. అక్కడున్న అనాథలకు చిన్నారులు బిస్కెట్స్, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్‌అల్తాఫ్, ఆర్ఐ దుర్గాలక్ష్మి, ఈ–కిడ్స్ వైస్‌ప్రిన్సిపాల్ రాధ పాల్గొన్నారు.


పండ్లు అందజేస్తున్న చిన్నారులు

# ముఖ్యమంత్రి ఆదేశాలతో ఆర్థికసాయం అందజేత


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**నంద్యాల/ అవుకు , మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ వైద్యానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అవుకు మండలం మెట్టుపల్లె సమీపంలో అవుకు రెండవ టర్నల్ జాతికి అంకితం చేసి పైలాన్‌ను ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి మరోసారి సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందజేసి మంచి మనసును చాటుకున్నారని కలెక్టర్ తెలిపారు. అనంతపురం జిల్లా నార్పల మండలం బొమ్మలకుంట గ్రామ నివాసి నారా పుల్లారెడ్డికి ఒక కిడ్నీ మాత్రమే ఉందని, అది కూడా చెడిపోయిందని తీవ్ర నొప్పులతో బాధపడుతున్నానని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని రాగా ఆయన స్పందించి ఆర్థిక సాయం అందజేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. అలాగే అవుకు మండలం గోకులదిన్నె గ్రామ నివాసి గంగే గుర్రప్ప తన కుమార్తె హ ర్షిత 16 నెలల పాప చిన్న వయసులోనే తన కుమార్తె గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుందని వ్యాధి చికిత్సకు తగిన ఆర్థిక స్థోమత తన వద్ద లేదని సహాయం చేయాలని ముఖ్యమంత్రిని కోరగా స్పందించిన ముఖ్యమంత్రి ఆర్థిక సాయం అందజేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. నారా పుల్లారెడ్డికి రూ. 5 లక్షలు, హర్షిత తల్లిదండ్రులకు రూ. లక్ష చెక్కును కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డిలు అందజేశారు. వ్యాధి గ్రస్తులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సభలో పాల్గొన్న ప్రముఖులు

**అవుకు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి అవుకు పర్యటన సందర్భంగా ఆయనను జిల్లా ఇంచార్జి మంత్రి ఎస్.బి అంజాద్ బాష , జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, కార్మిక శాఖా మంత్రి గుమ్మనూరు జయరాం, జలవనరుల ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ సలహాదారు హబీబుల్లా, జిల్లా పరిషత్ ఛైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జలవనరులశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషన్ కుమార్, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఈసాక్ బాష , శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి, శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, తోగూరు అర్థర్, బిజేంద్రనాథ రెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి, మార్క్‌ఫెడ్ ఛైర్మెన్ పి.పి నాగిరెడ్డి, కె.డి.సి.సి బ్యాంక్ ఛైర్మెన్ విజయ మనోహరి, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి మోహన్ రెడ్డి, జిల్లా ఎస్.పి కె. రఘువీర్ రెడ్డి తదితరులు ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.


ముఖ్యమంత్రిని కలిసిన చల్లా విఘ్నేశ్వర రెడ్డి


ముఖ్యమంత్రిని కలిసిన చల్లా శ్రీలక్ష్మి

# బుగ్గ రామేశ్వరునికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక పూజలు చేస్తున్న కాటసాని నాగమాధవిలత

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండలోని కాల్వబుగ్గలో వెలసిన శ్రీ బుగ్గ రామేశ్వరస్వామికి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి కుమార్తె కాటసాని నాగమాధవిలత గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి కుంకుమార్చనలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు కళ్లే లక్ష్మినారాయణశర్మ ప్రత్యేక ఆశీర్వాదాలు అందించారు. అంతకంటే ముందుగా ఓర్వకల్లు లో వెలసిన కొమ్ము చెరువు ఆంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### మంత్రాలయ పుణ్యక్షేత్రంలో

# జటిలమౌతున్న ట్రాఫిక్ సమస్యలు

- పార్కింగు ఫీజు చెల్లించిన వాహనాలు సైతం రోడ్లపైనే నిలుపుదల
- ట్రాఫిక్ సమస్యలు పట్టించుకోకుండా నిద్రావస్థలో పోలీసు అధికారులు

**మంత్రాలయం మేజరున్యూస్ :** మంత్రాలయం పేరుకు మాత్రమే అంతర్జాతీయ పుణ్యక్షేత్రం. ఈక్షేత్రంలో సజీవంగా బృందావన ప్రవేశం చేసి నేటికీ భజించిన వారికి కల్పవృక్షంగా, నమ్మిన వారికి కామధేనువుగా భక్తులకు కామితార్థములను ప్రసాదించు జగద్గురువులు శ్రీరాఘవేంద్రస్వామిని దర్శించుకొనేందుకు ప్రతిరోజూ తండోపతండాలు భక్తులు దేశ, విదేశాల నుంచి తరలి వస్తుండటవల్ల ఈ క్షేత్రం నిర ంతరం భక్తులతో సందడిగా ఉంటుంది. స్వామి దర్శనానికి వచ్చే భక్తుల వాహనాలు నిలుపుకొనేందుకు శ్రీమఠం షాపింగు కాంప్లెక్సు వెనుక భాగంలోని స్థలంలో విశాలమైన పార్కింగు స్థలం ఏర్పాటు చేసింది శ్రీమఠం యాజమాన్యం. దూరప్రాంతాలనుంచి వచ్చే భక్తుల వాహనాలకు శ్రీమఠం యాజమాన్యం పార్కింగు ఫీజు వసూలు చేస్తోంది తప్ప ఆ వాహనాలను పార్కింగు స్థలంలోకి పంపే యత్నం చేయడంలేదు. ఈకారణంగా పార్కింగు ఫీజు చెల్లించిన భక్తులు తమవాహనాలు రోడ్లపైనే పార్కు చేయడం జరుగుతోంది. దీనిపై స్థానిక పోలీసు అధికారులు ఆవగించంతమేర స్పందించిన


వాహనాల పార్కింగుతో ఇబ్బందికరంగా మంత్రాలయంలో ప్రధానరోడ్డు

ఆనవాళ్ళు కనిపించవు. పోలీసులు అధికారులు, పోలీసులు నిరంతరం నాటుసారా స్థావరాలపై, దాడులు చేయడం, స్థానిక ప్రైవేటు వసతిగృహాలపై దాడులను నిర్వహించడం, అక్రమ మద్యం రవాణాదారులను పట్టుకోవడం, వాహనాలను పట్టుకొని రకరకాల జరిమానాలు వసూలు చేయడం జరుగుతోంది. మంత్రాలయంలో రోజురోజుకూ అధికమౌతున్న ట్రాఫిక్ సమస్యలను పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు సర్వత్రావ్యక్తమౌతున్నాయి. శ్రీమఠానికి చెందిన


శ్రీమఠానికి చెందిన విశాలమైన పార్కింగు స్థలం

సెక్యూరిటి సిబ్బంది వాహనాల యజమానులనుంచి పార్కింగు ఫీజువసూలు చేస్తున్నారేతప్ప పార్కింగు ఫీజు చెల్లించిన వాహనాలను పార్కికింగు స్థలంలోకి తరలించడంతో నిర్లక్ష ్యం వహిస్తున్నారని చెప్పవచ్చు. దీనిపై జిల్లా అధికారులు స్పందించి వెంటనే ట్రాఫిక్ సమస్యపై అవసరమైన చర్యలు చేపట్టగలిగితే దూరప్రాంత ప్రయాణీకులకేగాక స్థానిక ప్రజలకు, వ్యాపార సంస్థలకు మేలు చేసినవారని చెప్పవచ్చు. జిల్లాపోలీసు అధికారులు ఎలా స్పందిస్తారన్నది వేచిచూడాలిమరి.